**నేటి నుంచి రంజాన్ మాసం...**

తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి.

# నిజం చెప్తాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

**పోసానికి అస్వస్థత**

విక్టరీ వెంకటేశ్ తాజా బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో గోదారి గట్టు మీద రామ చిలుకవే పాట ఎంత హిట్టయ్యిందో తెలిసిందే. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మైక్ పట్టుకున్న రమణ గోగుల ఈ పాటతో తన మార్క్ చూపించారు. మూవీ ట్రైలర్ విడుదలైన నాటి నుంచి ఈ పాటపై రీల్స్ చేస్తూ నెటిజన్లు వైరల్ చేశారు. సోషల్ మీడియాలో ఈ పాట ఇప్పటికీ ట్రెండింగ్ లోనే ఉంది.

సూర్యాపేట | ఆదివారం | 02-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 16 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరు వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు

**- రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు: కేటీఆర్**
**- నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయని విమర్శ**
**- కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధులు, నియామకాలకు పూర్తి న్యాయం చేశారన్న కేటీఆర్**



హైదరాబాద్,మార్చి1 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ అశోక్ నగర్ వెళ్లి ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు దాటినా ఆరువేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో నీళ్లు పాతాళానికి, నిధులు ఢిల్లీకి, నియామకాలు గాలికి పోయాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో నీళ్లు, నిధులు, నియామకాల గురించి మాట్లాడుకున్నామని, వాటి సాధన కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికి నీళ్లు తెచ్చుకున్నామని, సాగునీటిని ఇచ్చి వ్యవసాయ విస్తరణ పెంచడం ద్వారా పంట దిగుబడి పెంచామని, లక్షలాది ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలకు కేసీఆర్ సంపూర్ణ న్యాయం చేశారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ మీద కోపంతో సాగునీరు ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ధ్వజమెత్తారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు

- కేంద్ర పథకాలను అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశానన్న కిషన్ రెడ్డి
- అబద్ధాలు చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని వెల్లడి
- ముఖ్యమంత్రులతో సంబంధం లేకుండా అభివృద్ధి కోరుకునే వ్యక్తిని
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్,మార్చి1 పార్టీలు, ముఖ్యమంత్రులతో సంబంధం లేకుండా తెలంగాణ అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని తాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రులకు ఎన్నో లేఖలు రాశానని చెప్పారు. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అబద్ధాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ.10 లక్షల కోట్ల విలువైన పనులను తాము ఇప్పటికే వివరించామని అన్నారు. తాను ఇతర కేంద్రమంత్రులను బెదిరించానంటూ కాంగ్రెస్ నేతలు దిగజారుడు మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో నిర్మించే ఏడు టెక్స్‌టైల్ పార్కులలో ఒకటి తెలంగాణకు తీసుకువచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం ఆర్ఆర్ఆర్‌ను మంజూరు చేసిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. హామీలను పక్కన పెట్టి బీజేపీపై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.

## ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

-హైదరాబాద్‌కు మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలి
- ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం
- ప్రభుత్వమే సరైన ధరలకు ఇసుకను సరఫరా చేయాలన్న ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నగరానికి మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు టీజీఎండీసీ నుండి ఇసుకను సరఫరా చేయాలని అన్నారు. నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీఎండీసీయే సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వమే సరైన ధరలకు ఇసుకను సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మైనర్ ఖనిజాల బ్లాకుల వేలానికి వెంటనే టెండర్లను పిలవాలని ఆయన సూచించారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటు

**- ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడి**
**- పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీసు**
**- బ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలన్న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ**
**తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాకపోవడంతో చర్యలు**



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం షాకిచ్చింది. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ వెల్లడించింది. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో ఆయనకు ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. ఈ నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఢిల్లీలో ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్

**- 15 ఏళ్లు పైబడిన వాహనాలకు ఏప్రిల్ 1 నుంచి బంకుల్లో నో పెట్రోల్, డీజిల్**
**- ఈ మేరకు పెట్రోల్ బంకులకు రవాణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఆదేశాలు**
**- ఈ వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక పరికరాల ఏర్పాటు**

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య భూతంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. రోజురోజుకీ అక్కడ కాలుష్యం పెరుగుతోంది. దీంతో కాలుష్య నివారణకు ఢిల్లీ సర్కార్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయవద్దని ఆదేశించింది. ఈ మేరకు రవాణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఈరోజు ఢిల్లీలోని అన్ని పెట్రోల్ బంకులకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 1 నుంచి అందరూ తప్పకుండా నిబంధనలు అమలు చేయాలని బంకుల యజమానులను ఆదేశించారు. వాయు కాలుష్యంతో ఢిల్లీ సతమతమవుతోందని, ఇకపై కఠిన నిర్ణయాలు తప్పవని మంత్రి చెప్పారు. అప్పుడే పరిస్థితుల్లో ఎంతోకొంత మార్పు రావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వాహనాలను గుర్తించేందుకు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేక పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే 2025 చివరి నాటికి పబ్లిక్ సీఎన్‌జీ బస్సుల్లో 90 శాతం బస్సులను తొలగిస్తామని ప్రకటించారు. వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి మంజీందర్ సింగ్ తెలిపారు.

## పిల్లలను అన్ని షోలకు అనుమతించాలి

**- మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట**
**- 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని సవరణ ఉత్తర్వులు జారీ**
**- మరోవైపు బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరణ**
**- తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా**

తెలంగాణలోని మల్టీప్లెక్స్ థియేటర్లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 ఏళ్ల లోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని న్యాయస్థానం సవరణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. మరోవైపు తెలంగాణలో బెనిఫిట్, ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరించింది. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేసింది. సినిమా టికెట్ల ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సమయంలో జస్టిస్ బి. విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెకండ్ షోలకు పిల్లలు వెళ్లడం ద్వారా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. న్యాయవాది వాదనలతో ఏకీభవించిన కోర్టు... రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 ఏళ్ల లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించొద్దని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ విషయమై అన్ని వర్గాలతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఈ క్రమంలో మల్టీప్లెక్స్ యాజమాన్యాలు హైకోర్టు ఉత్తర్వులపై మధ్యంతర పిటిషన్ దాఖలు చేశాయి. పిల్లల ప్రవేశంపై ఆంక్షల కారణంగా తాము ఆర్థికంగా నష్టపోతున్నామని తమ పిటిషన్‌లో పేర్కొన్నాయి. దీనిపై రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకునేవరకు హైకోర్టు ఆంక్షలను ఎత్తివేయాలని కోరాయి.

## మహిళా దినోత్సవం రోజున పలు కొత్త పథకాలకు శ్రీకారం

- ఇందిరా మహిళా శక్తి పాలసీని ముఖ్యమంత్రి విడుదల చేస్తారన్న మంత్రి
- పట్టణాల్లో మహిళా సంఘాల బలోపేతానికి కీలక ప్రకటన రావొచ్చని వెల్లడి

మహిళా దినోత్సవం (మార్చి 8) రోజున సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో సుమారు లక్ష మంది మహిళలతో సభను నిర్వహిస్తామని తెలంగాణ మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా దినోత్సవం రోజున పలు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పాలసీని విడుదల చేస్తారని వెల్లడించారు.నారాయణపేట జిల్లాలో పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహిస్తున్నారని, మిగతా 31 జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు రంగ సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని ఆమె తెలిపారు. మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగావాట్ల



సోలార్ విద్యుత్ ప్లాంట్లను ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారని తెలిపారు.వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన మహిళల కుటుంబాలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను అందిస్తారని తెలిపారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేసే అవకాశముందని తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



## - ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చౌటుప్పల్ మార్చి 01(నిజంచెపుతాం): చౌటుప్పల్ మండల పరిధి పంతంగి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు రాజకీయ నాయకులుగా,అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ముఖ్యమంత్రిగా అశోక్, శాసనసభ్యులుగా అక్షయ్,గ్రామ సర్పంచిగా నిశాంత్,సిఎస్ గా మేఘనాథ్,కలెక్టర్ గా దేవిశ్రీ,డీఈవోగా జస్విక ఎమ్మార్వోగా రిషిక,ఎంపీడీవోగా ఆనంది, ఉపాధ్యాయులుగా రంజిత్,అక్షిత్, లోహిత్,భానుశ్రీ,గ్రేసీ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఐ.శ్రీనివాస్,డి.మంజుల కే.సరిత మరియు విద్యా వాలంటీర్లు స్వప్న, దీపిక,మమత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

## - గుండగోని జయశంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు టీయూడబ్ల్యూజే హెచ్ -143



మునుగోడు మార్చి 01 (నిజం న్యూస్): జర్నలిస్టులకు ప్రయోజనం చేకూర్చే అక్రిడేషన్ కార్డుల జారీలో కోతలు విధించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అవసరమైతే రోడ్డు ఎక్కి అయినా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా ప్రత్యక్ష పోరాటాలకు టి యు డబ్ల్యు జే హెచ్ -143 యూనియన్ ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశం టీయూడబ్ల్యూజే హెచ్ -143 ఆధ్వర్యంలో గట్టుప్పల్ లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. టీయూడబ్ల్యూజే ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘం ఏ ఒక్క పార్టీకి వ్యతిరేకం, అనుకూలం కాదని, ఏ ప్రభుత్వం ఉన్నా జర్నలిస్టుల హక్కులకు భంగం కలగకుండా, వారి సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వంతో జర్నలిస్టులకు అవసరమైన అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధిని సమకూర్చుకొని కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు సహాయం అందించడంతోపాటు, వారి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందని,, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులందరికీ అండగా నిలిచిన చరిత్ర టీయూడబ్ల్యూజే హెచ్ -143కి దక్కుతుందని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుల యూనియన్ ను పటిష్టవంతం చేయడానికి మండల స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తే వారం రోజుల్లోగా సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి యూనియన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, నాంపల్లి, మరి గూడెం, గట్టుప్పల్, మునుగోడు, మండల కమిటీలను నూతన కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. సభ్యత్వం ఉన్నవారికి మాత్రమే కమిటీలలో చోటు కల్పించాలని గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. జర్నలిస్టుల విస్తృతస్థాయి సమావేశానికి ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ అవార్ భాస్కర్ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. సీనియర్ జర్నలిస్ట్ గాలెంక గురుపాదం మాట్లాడుతూ జర్నలిస్టులకు పైసా ఆదాయం లేకున్నా ఈర్ష స్వభావంతో కలిసికట్టుగా ఉండడం లేదని, ఐక్యత లోపిస్తే జర్నలిస్టుల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు పోలగోని లక్ష్మీకాంత్ గౌడ్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ టీయూడబ్ల్యూజే -143 నూతన కమిటీకి అధ్యక్షులుగా బొడ్డుపల్లి సతీష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కోడి రాములు ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా కామిశెట్టి యాదయ్యను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీని ప్రకటిస్తామని నూతన అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి సతీష్, కోడి రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎం గాలయ్య, శ్రీశైలం, రామస్వామి, జి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

# కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01(నిజం చెపుతాం)బస్వాపురం ప్రాజెక్టునుండిగచ్చుబాయి,కేసారం,బాలంపల్లి,చందుపట్ల,కుమ్మరిగూడెం,వీరవెల్లి చెరువులు నింపడానికి కాలువలను శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి గూడెం దగ్గర రైతులతో మాట్లాడి రైతుల సమస్యను త్వరలో పరిష్కరిస్తామని చెప్పి తాత్కాలిక మరమ్మతులు చేస్తామన్నారు. గచ్చుబాయి చెరువు నింపడానికి రైతులందరూ సహకరించాలన్నారు. రైతులందరూ తమ భూములకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరగా వీలైనంత త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రోడ్డు కటింగ్ చేసి గచ్చుబాయ్ చెరువుకు నీళ్లు వెళ్ళడానికి రైతులతో మాట్లాడి వారిని ఒప్పించి వెంటనే అక్కడ ఉన్న అధికారులను పిలిచి కాలువ పనులు ప్రారంభించి గచ్చుబాయ్ చెరువుకు నీళు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,గ్రంధాలయ చైర్మన్ అవేస్ ఛీస్తి,పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్,మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ,ఎండీ మాజహార్,షాగంటి రామచంద్ర,పల్లెర్ల యాదగిరి,అవిశెట్టి పాండు,కాయితి వెంకటరెడ్డి,సామల రవీందర్ పాల్గొన్నారు.

# సేవాదళ్ ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01(నిజం చెపుతాం)భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో గుట్ట ప్రాంతం నీటి సమస్య ఎక్కువగా ఉందని వేసవికాలం సందర్భంగా ఒక బోరు పైప్ లైన్ తో 3 ఏరియాలో వేసి మినీ ట్యాంక్ ఏర్పాటు చేయాలని సేవాదళ్ నాయకులు పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో భువనగిరి శాసన సభ్యులు కుంభమైల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి మాట్లాడుతూ...సమస్య పర్యవేక్షణ చేసి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ...ఆ ప్రాంతంలో వాటర్ సమస్య దాదాపు సంవత్సరం నుంచి ఉన్నదని గతంలో మినీ ట్యాంక్ పైప్ లైన్ ఉండేదని సిసి రోడ్ వేసిన సందర్భంగా తొలగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి.మజార్, టౌన్ సేవాదళ్ ప్రెసిడెంట్ డాకూరి ప్రకాష్,ఎండి.జానీ పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినం



ఇల్లంతకుంట మర్చి 1(నిజం చెపుతాం ) ఇల్లంతకుంట మండల కేంద్రంలో. మాదిగ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా.పద్మ శ్రీ అవార్డు గ్రహీత.ఎం అర్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు.శ్రీ. మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎం అర్ పి ఎస్ మండల అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు గుండ్రటి రాజు. జిల్లా కో కన్వీనర్ రాకేష్ మార్పస్,మండలాల అధ్యక్షులు,కార్యదర్శులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వర్గీకరణ అమలు జరిగినప్పుడే మాదిగ అమరుల ఆత్మకు శాంతి

## - ఎంఎస్పీ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01(నిజం చెపుతాం)ఆగస్టు 1న ఎస్సీల వర్గీకరణ కనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తో వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని అది మాదిగ అమర వీరులకు అంకితమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారని ఎమ్మెస్పి,ఎమ్మార్పియస్ నాయకులు అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర ఎమ్మెస్పి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు,ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ... మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటంలో మాదిగ బిడ్డలు తమ ప్రాణాలు జాతి భవిష్యత్తు కోసం అర్పించారని ఆ అమరుల త్యాగాల ఫలితంగా నేడు వర్గీకరణ సాధించామని అన్నారు. ప్రాణ త్యాగం చేసిన అమరులను త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి ఒకటి న మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతామని ఆయన తెలిపారు. యస్సీ వర్గీకరణ ఏ.బి.సీ.డి లుగా శాస్త్రియంగా అమలు జరిగినప్పుడే అమరులకు నిజమైన నివాళి అని అమలు జరుగేదాకా మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో ఉద్యమిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎంఎస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ,యం.ఈ.ఎఫ్ రాష్ట్ర నాయకులు బండారు రవివర్ధన్ మాదిగ,సీనియర్ నాయకులు పందుల భిక్షపతి



మాదిగ,గజ్జెల్లి పవన్ మాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,జాలిగాం రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ పెండింగ్ బిల్లును చెల్లించాలని ఎమ్మెల్యేకు వినతి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 01(నిజం చెపుతాం)విజయ డైరీ పెండింగ్ బిల్లును చెల్లించాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి బస్వాపురం విజయ డైరీ రైతులు వినతి పత్రం అందజేశారు. పెండింగ్ లో ఉన్న పాల బిల్లులను వెంటనే విడుదల చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్,బస్వాపురం విజయ డైరీ చైర్మన్ కోయగిరి మల్లికార్జున్,రైతులు చిక్కుల పాండు,మచ్చ మధు,నరాల చంద్రయ్య, గాండ్ల నరసింహ,కోయగిరి కర్ణాకర్,నోముల లక్ష్మీ నరసింహ,మచ్చ శ్రీశైలం,బబ్బురాజు,రసాల ఐలయ్య,పూస రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయ పంప్ సెట్ల కరెంట్ వైర్లు చోరీ

## - సుమారు 14 మంది రైతుల కరెంటు వైర్లు చోరీ

చౌటుప్పల్,మార్చి 01(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని జైకేసారం గ్రామంలో వ్యవసాయ పంప్ సెట్ ల వద్ద కరెంటు వైర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. చౌటుప్పల్ ఎస్సై కే.యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం జై కేసారం గ్రామానికి చెందిన మాదగొని రమేష్ అతని పొలానికి దగ్గరలో గల గోకారం చెరువు నుండి మోటర్ పంప్ సెట్ల ద్వారా నీటి సరఫరా చేస్తూ వ్యవసాయం సాగు చేస్తుంటాడు. కాగా గత తేదీ28 శుక్రవారం రోజున అతడు తన మోటార్ వద్దకు వెళ్లి మోటర్ ను చూసుకొని సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చాడు. తేదీ01శనివారం రోజు ఉదయం మోటార్ వద్దకు వెళ్లి వ్యవసాయ పంపుసెట్టు ద్వారాపొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్ళగా గుర్తు తెలియని వ్యక్తులు తన మోటారుకు ఉన్న కరెంటు వైర్లను దొంగిలించారని అన్నారు. దొంగిలించబడిన వైరు సుమారు 20 మీటర్లు ఉంటుందని దాని విలువ 3 వేల రూపాయలు అవుతుందని తెలియజేశారు.తన వైరుతోపాటు ఆ చుట్టుపక్కల ఉన్న సుమారు 14 మంది వ్యవసాయ రైతుల వైర్లు కూడా దొంగిలించబడ్డాయని ఫిర్యాదులో తెలియజేశారు.పిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై యాదగిరి తెలియజేశారు.

# మంత్రి పొన్నం ను కలిసిన వెంకటేశ్వర ట్రస్ట్ యాజమాన్యం



రాజపేట, మార్చి1(నిజంచెపుతాం) రాజపేట మండల కేంద్రంలో రేణిగుంట రాజపేట సరిహద్దు లో నూతనంగా నిర్మించిన శ్రీగిరి సంకల్ప సిద్ది వెంకటేశ్వర స్వామి దేవాలయ ట్రస్ట్ యాజమాన్యం ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం గజ్వేల్ నుండి వయా రాజాపేట మీదుగా ఆలేరు వరకు భక్తుల సౌకర్యార్థం కోసం బస్సులు నడిపించాలని కోరుతూ మంత్రి కి వినతి పత్రం అందించారు.దీనికిగాను మంత్రి సానుకూలంగా స్పందిస్తూ బస్సు ను ప్రయాణికుల సౌకర్యం కొరకు వేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ యాజమాన్యం పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



యాదగిరిగుట్ట, మార్చి1 (నిజంచెప్ుతాం) యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామానికి చెందిన పులుగం యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా. వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు సుంకె ప్రసాద్ శనివారం పరామర్శించి. రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు డొంకెన గణేష్ గౌడ్, స్కైలాబ్ గౌడ్( పాండు), కటకం జ్ఞానేశ్వర్, సిద్ధిరాజు, అంజయ్య, సుధాకర్, గణేష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన 75 కుటుంబాలు..

ఆదోని మార్చి 01 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ )నియోజకవర్గంలో ఉన్న డనాపురం సర్పంచ్ చంద్రశేఖర్, చిన్న పెండేకల్లు బీజేపీ నాయకుడు చిలుక జయరాం,గోనబావి మాజీ ఎంపిటిసి గోవిందు ఆధ్వర్యంలో మూడు గ్రామాల నుండి వైఎస్సార్ పార్టీకి చెందిన సుమారు 75కుటుంబాలు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే శ్రీ డాక్టర్ పివి పార్థసారథి కార్యాలయములో భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గములో వైఎస్సార్ పార్టీ సాయిప్రసాద్ రెడ్డి అవినీతి పాలనతో విసిగివేసారి కూటమి ప్రభుత్వము లో నేను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నాకు అండగా నిలవడానికి వచ్చిన మీ అందరికీ భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానం పలకడమే కాకుండా ఆదోని నియోజకవర్గ అభివృద్ధిలో మిమ్మల్ని అందరినీ భాగస్వాములను చేసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని బిజెపి పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు వెల్లాల మధుసూదనశర్మ,కల్లుపోతుల సురేష్, రంగన్న యాదవ్, రంగస్వామి, విశ్వనాథ్,గోనబావి రాముడు, మొదలైన వారు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమ అమరులకు ఘన నివాళి



చందుర్తి మార్చి1(నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలోఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం ప్రాణాల సైతం అర్పించి మాదిగ బ్రతుకులలో వెలుగులు నింపడానికి ఆహుతులైన అమరులకు నివాళులర్పించడం జరిగిందని మండల శాఖ అధ్యక్షులు శంకర్ అన్నారు. జాతి కోసం ముందుండి ఎన్ని కార్యక్రమాలకైనా సిద్ధంగా ఉంటామని ఎమ్మార్పీఎస్ కోసం ప్రాణాల సైతం అర్పించడానికి లెక్క చేయబోమని వారు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు, ప్రచార కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, ఆవు నూరి రాజు, నేరెళ్ల సురేష్, నేరెళ్ల దేవయ్య, నరసయ్య, రాజు, ఎల్లయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.


## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ నేత జూపల్లి రాజేశ్వర్ రావు బియ్యం వితరణ:



**- 12 వేల రూ. ఆర్థిక సహాయం:**

తంగల్లపల్లి, మార్చి1, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామానికి చెందిన రాగుల దేవయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నెల రోజుల పాటు కరీంనగర్ సర్కార్ దవాఖానలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నేత జూపల్లి రాజేశ్వర్ రావ్ పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అలాగే సోషల్ మీడియా వేదికగా కలెక్ట్ చేసిన 12 వేల రూపాయల మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేసిన కాంగ్రెస్ నేతలు మందాటి తిరుపతి యాదవ్, జూపల్లి రాజేశ్వర్ రావు. ఈ సందర్భంగా బాధిత పేద కుటుంబానికి సాయం అందించి అండగా నిలిచిన జూపల్లి రాజేశ్వర్ రావు కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు, నాయకులు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక కాంగ్రెస్ నేతలు ఆత్మకూరి నాగరాజు, నక్క సురేష్, గాదం తిరుపతి, రాజు, కావటి మల్లేశం, గుండవేని మహేష్, ఆత్మకూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు



**- మాజీ మంత్రి వర్యులు విడదల రజిని..**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి:1మహనీయుడైన మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో..నెల రోజులపాటు నియమ నిష్ఠలతో ముస్లింలు కఠిన ఉపవాస వ్రతం ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారని మరియు క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశం అని అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే ఈ నెలలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని,ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్‌ను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకం అని మాజీ మంత్రి గారు అన్నారు...మనిషిలోని చెడు భావాల్ని,అధర్మాన్ని,ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని, రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలు అందరికీ మాజీ మంత్రి వర్యులు విడదల రజిని శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీలో ఆ వాహనాలకు పెట్రోల్, డీజిల్ బంద్

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య భూతంతో పోరాడుతున్న విషయం తెలిసిందే. రోజురోజుకీ అక్కడ కాలుష్యం పెరుగుతోంది. దీంతో కాలుష్య నివారణకు ఢిల్లీ సర్కార్ తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయవద్దని ఆదేశించింది. ఈ మేరకు రవాణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా ఈరోజు ఢిల్లీలోని అన్ని పెట్రోల్ బంకులకు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 1 నుంచి అందరూ తప్పకుండా నిబంధనలు అమలు చేయాలని బంకుల యజమానులను ఆదేశించారు. వాయు కాలుష్యంతో ఢిల్లీ సతమతమవుతోందని, ఇకపై కఠిన నిర్ణయాలు తప్పవని మంత్రి చెప్పారు.

# అపోలో ఆశీర్వాద్ పథకం వృద్ధులకు ఎంతో మేలు...

**- కలెక్టర్ షాన్ మోహన్..**




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)మార్చి 1:అపోలో ఆసుపత్రి ప్రవేశ పెట్టిన ఆశీర్వాద్ పథకం పిల్లలు ఎక్కడో దూరంగా ఉన్న పిల్లలు అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధ తల్లిదండ్రులకు ఎంతో మేలు కలుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. శనివారం అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో కాకినాడలోని ఓ ప్రైవేటు హోటల్లో ఆశీర్వాద్ పథక ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ పథకం సంబంధించి అపోలో రీజనల్ సీఈవో సుబ్రహ్మణ్యం వివరించారు. నడవలేని కదలలేని స్థితిలో ఉన్న వృద్ధులకు టెలి మెడిసిన్, టెలికాలర్ ద్వారా తెలుసుకొని వారికి వైద్య సహాయం అందించవచ్చున్నారు ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ ఈ పథకం విదేశాల్లోనూ దూరంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు తాను కాకినాడలో పనిచేస్తున్నా కడపలో ఉన్న తన తల్లిదండ్రులు అనారోగ్యంనకు గురైతే వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ఈ పథకం అలాంటి వారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇంటికి వెళ్లి వైద్యం అందించడం ద్వారా వారు ఎటువంటి అనారోగ్యం గురయ్యారో తెలుసుకొని వైద్యంతో నయం చేసేందుకు మేలు కలుగుతుందని కలెక్టర్ చెప్పారు. అనంతరం అపోలో ఆశీర్వాద్ బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంకు అపోలో ఏవో ఐవి రమణ, మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, సిబ్బంది హాజరయ్యారు.

# 14న పిఠాపురంలో జనసేన 12వ ఆవిర్భావ సభ...





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 1: -ఈనెల 14వ తేదీన పిఠాపురం నియోజవర్గంలోని చిత్రాడ గ్రామంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై శనివారం కాకినాడ కొళాయి చెరువు ఆవరణలో ఉన్న కళాక్షేత్రంలో సభను నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై సభ నిర్వహణ తీరు తెన్నులు ఏర్పాట్లు గురించి వివరించారు. ప్రభుత్వంలో ఉంటూ పార్టీని బలోపేతం చేసే దిశగా ఈ సభ ఉంటుందని ఆయన చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాల హృదయం ఉన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాలను అనుసరించి ఈ సభను ప్రజాహితంగా నిర్వహిస్తామన్నారు. ఎనిమిది నెలల నుంచి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటూ ఒకపక్క ప్రభుత్వాన్ని ఐక్యం చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పార్టీ నిర్మాణంపై జనసేనాని పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు దిశా నిర్దేశం ఈ సభలో చేస్తారని చెప్పారు. ఈనెల 14వ తేదీన పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో నిర్వహించడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఈ సభ విజయవంతానికి కార్యకర్తలు అంతా కృషి చేయాలన్నారు. అనంతరం పార్టీ సభ ఆవిర్భావ పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, మండలి బుద్ధ ప్రసాద్, బత్తుల బలరామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్, లోకం మాధవి, కొణతాల రామకృష్ణ, ఆరణి శ్రీనివాస్, పులవర్తి ఆంజనేయులు, సామినేని ఉదయభాను, కౌడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల చైర్మన్ తోట సుధీర్, కాకినాడ సూపర్ బజార్ చైర్మన్ పెసింగి ఆదినారాయణ, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావు, సి అజయ్ కుమార్, బొలిశెట్టి సత్యనారాయణ, కదలి ఈశ్వరి, గంట స్వరూప దేవి, సుంకర కృష్ణవేణి, బి స్వాతి లక్ష్మి, దార్లపూడి క్రాంతి, బోడపాటి శివ దత్, బండారు శ్రీనివాస్, వేగుళ్ల లీలా కృష్ణ, పై సోనీ ఫ్లోరెన్స్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎం ఎస్ ఎన్ క్యాంపస్, కాకినాడ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ ఎస్. ప్రసాంత్ శ్రీ బాధ్యతలు స్వీకారం



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 1:-కాకినాడ ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఎం ఎస్ ఎన్ క్యాంపస్‌కు కొత్త ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. కమల కుమారి ఆమెకు అధికార బాధ్యతలను అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీ అధ్యాపకులు, బోధనేతర సిబ్బందితో సమావేశం నిర్వహించి, విద్యార్థుల అభివృద్ధి, క్యాంపస్ పురోగతి తదితర అంశాలపై చర్చించారు. అన్ని విభాగాల మధ్య సమన్వయంతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు ఈ అవకాశం కలిపించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్న శ్రీ కి కృతజ్ఞతలు తెలియజేశారు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పోచయ్య, డాక్టర్ స్టీఫెన్, మనోజ్ దేవా, డాక్టర్ శ్రీరామరాజు, డాక్టర్ మధు కుమార్, డాక్టర్ గోపీ, డాక్టర్ హరి బాబు, శ్రీమతి రాధా మాధవి, డాక్టర్ హరికా, శ్రీమతి హేమలత, విజయశ్రీ ,ఎస్తరు రాణి ఎస్టాబ్లిషమెంట్ విభాగం నుండి వి. శ్రీనివాస్, అజయ్ కుమార్, సురేంద్ర, చైతన్య తదితరులు హాజరై ప్రిన్సిపాల్‌ను అభినందించారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులందరూ ప్రొఫెసర్ ప్రశాంతి శ్రీకి అభినందనలు తెలియజేశారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధికి బడ్జెట్ లో కేటాయింపులు పట్ల బీసీ వర్గాలు హర్షం

**- రాష్ట్ర బీసీ నాయకుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు...**




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(కాకినాడ జిల్లా): బడ్జెట్లో వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చి బడ్జెట్ ను ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టడం పట్ల రాష్ట్ర బిసి నాయకుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు హర్షం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా ప్రతి ఒక్కరికి 15000 రూపాయిలు సంవత్సరానికి బడ్జెట్లో కేటాయించారని, బీసీల అభివృద్ధికి 47,456 కోట్లు, మైనార్టీలకు 5,434 కోట్లు, ఎస్సీలకు 15, వేల కోట్లు, ఎస్టీలకు 8,159 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకి 20 వేల రూపాయలు ఇవ్వడానికి 9,400 కోట్లు కేటాయించడం, ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత పథకానికి 2,600 కోట్లు కేటాయించడం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద 27,518 కోట్లు కేటాయించడం, నీటిపారుదల, విద్య, వైద్య రంగానికి అధిక నిధులు కేటాయించడం అభినందనీయం అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూర్చే ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ హామీ పథకాల అమలకు కృతనిశ్చయంతో ఉండి బడ్జెట్ కేటాయింపులు జరగడం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, బడ్జెట్ కేటాయింపు పై రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

# కాకినాడ రూరల్ బాధితుడికి సిఎం సహాయనిధి కల్పించాలి



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 1:-మెదడులో రక్త కణాలు బ్లాక్ అయిపోవడం వలన శరీరం చచ్చుబడిపోయి మంచాన పడిన కాకినాడ రూరల్ గోపీ కృష్ణ కాలనీకి చెందిన ఎలక్ట్రీషియన్ వాసం శెట్టి ప్రసన్న కుమార్ (35) కు వివేకా అభ్యుదయ సేవా సమితి 26కేజీ ల బియ్యం రెండు వేల అయిదువందల నగదు అందజేసి సహకరించిం ది. సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు చేతుల మీదుగా అందించారు. రూరల్ ఎమ్మెల్యే పంతం వేంకటేశ్వరరావు (నానాజీ) ద్వారా సి ఎం సహాయనిధికి ప్రోఫార్మా దాఖలు చేసిన దృష్ట్యా ఇప్పటికే 8లక్షల రూపాయల వైద్యాన్ని ప్రయివేటుగా చెల్లించి పొందారని మరో రెండు లక్షలు ఖర్చు అయ్యే పరిస్థితి వున్నందున సి ఎం కార్యాలయం నుండి సహాయ నిధి సహకారం 10లక్షలు సకాలంలో కల్పిస్తే వీరి వెతలు తీరతాయన్నా రు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ దృష్ట్యా కలెక్టర్ గ్రీవెన్స్ వెళ్ళే అవకాశం లేనందున వచ్చే వారం గ్రీవెన్స్ కి వెళ్లాలని సూచించారు. జిల్లా మంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్న దృష్ట్యా ఇతని కుటుంబ కష్టాలు తెలుసుకుని సి ఎం సహాయ నిధి త్వరగా అందించే సహాయం చేయాలన్నారు. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు ఇతని కుటుంబానికి పోషణ సహాయం అందించా లని కోరారు. ఎటువంటి పని చేసే శక్తి లేక భార్య ఆసరాతో ఇద్దరు అమ్మాయిలతో ఆవేదన చెందుతున్న అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. వివేకా అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పెంకే నూకరాజు కార్యదర్శి వెంకన్న పాల్గొన్నారు. ఫోటో: వివేకా అభ్యుదయ సేవా సమితి ఏర్పాటు చేసిన బియ్యం నగదు అందించిన రమణరాజు.

# 46 నకిలీ మద్యం బాటిళ్ళ స్వాధీనం.. ఇరువురు అరెస్టు ..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 1:-ఖాళీగా ఉన్న మద్యం సీసాలో స్థానిక మద్యాన్ని నింపుతూ విదేశీ మద్యం అంటూ విక్రయాలు చేస్తున్న ఇరువురుని అరెస్ట్ చేసి వారి నుండి 46 మద్యం బాటిళ్ళను కాకినాడ త్రీ, క్రైమ్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. శనివారం దీనికి సంబంధించిన వివరాలను త్రీటౌన్ సీఐ కెవిఎస్ సత్యనారాయణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సాంబమూర్తి నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ సలీం భాషా, కాకినాడ బ్యాంక్ పేటకు చెందిన శీలం రామకృష్ణలు గత మూడు నెలల నుంచి డబ్బు సులువుగా సంపాదించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి ఖాళీ విదేశీ మద్యం బాటిల్లను సేకరించి కాకినాడలో దొరికే ఇండియన్ మేడ్ విస్కీ లిక్కర్ బాటిళ్లను కొని ఒక పరికరంతో ఖాళీ సీసాలోకి మందును నింపి విదేశీ బాటిళ్ళంటూ ఎక్కువ నగదుకు అమ్మేవారన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాము నిఘాను ఏర్పాటు చేయగా ఈ విషయం తమ దృష్టికి రావడంతో వారిద్దరిని శుక్రవారం బ్యాంకు పేటలో అరెస్ట్ చేసామని సిఐ సత్యనారాయణ చెప్పారు. అరెస్ట్ చేసిన ముద్దాయిలను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాకినాడ త్రీ టౌన్ లాండ్ ఆర్డర్ ఎస్సై కే విజయ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను ఆదుకునే బడ్జెట్ ఇది - ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా మార్చి 1 నిజం చెప్తా న్యూస్ అనపర్తి రాష్ట్ర బడ్జెట్ పై స్పందిస్తూఎమ్మెల్యే నల్లమిల్లి మీడియాతో మాట్లాడారునిన్నటి రోజున ఏదైతే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా ఉంది. అదేవిధంగా ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది.గత వైసిపి పాలకులు చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థల్ని పునరుద్ధరింప చేసే దిశగా అనేక సవాళ్లను సంక్లిష్ట పరిస్థితులను అధిగమించి పునర్ నిర్మించే దిశగా ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రజల తరఫున ధన్యవాదాలుతెలియజేసుకుంటున్నారు.ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఎస్సీ , ఎస్టి , బీసీ ల సంక్షేమం కోసం గ ఎటువంటి నిధులు కేటాయించని పరిస్థితి నుంచి ఇవాళ ప్రతి వర్గానికి వారి వారి అభ్యున్నతి కోసం నిధులు కేటాయించే పరిస్థితి చూసాం. అదేవిధంగా దుర్మార్గపు పన్నులు.. చెత్త పన్ను వంటి పన్నులను తొలగిస్తూ అభివృద్ధి వికేంద్రీకరణకి ప్రాధాన్యం ఇచ్చేలాగా బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది ముఖ్యంగా ఏదైతే సూపర్ సిక్స్.. మేనిఫెస్టోలో ఉన్న కార్యక్రమాలు అమలులో పెట్టడం జరిగింది. బడ్జెట్లో అన్నదాత సుఖీభవ కోసం నిధులు కేటాయించడం జరిగింది . అదేవిధంగా దీపం 2 పథకానికి 2601 కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కోసం 6300 కోట్లు కేటాయించడం జరిగింది. తల్లికి వందనం కోసం 9407 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ విధంగా సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఎన్టీఆర్ భరోసా ఫించన్ల కార్యక్రమం ఇప్పటికే పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుంది. దీనికోసం 27518 కోట్ల కేటాయించడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వం వారు నవరత్నాల కోసం ఎప్పుడైనా ఈ విధంగా కేటాయింపులు బడ్జెట్లో చేశారా అని ప్రశ్నిస్తున్నాను. ఇవాళ సూపర్ సిక్స్ కోసం ఒక ప్రాతిపదికన బడ్జెట్లో నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. అదేవిధంగా మిగిలిన కార్యక్రమాలు కూడా తొందర్లోనే చేపట్టడం జరుగుతుంది. వాటికి కూడా ప్రొవిజన్స్ పెట్టడం జరిగింది. ఈ విధంగా అన్ని



వర్గాలని, అన్ని వర్గాల ప్రజల్ని ముఖ్యంగా వ్యవసాయ రంగం ఆదుకునే దిశగా ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. దాదాపు 48000 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ని కూడా ప్రవేశ పెట్టడం జరిగింది.ఈ సమావేశంలో అనపర్తి నియోజకవర్గం %ూా% నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో అప్పులు చేసి ప్రజలపై భారాలు వేయవద్దు

**- రాష్ట్ర బడ్జెట్ కు నిరసనగా సిపిఎం ధర్నా**
**- ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి**
**- కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులను పర్మినెంట్ చేయాలి**
**- ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు విడుదల చేయాలి**
**- ధరలు అదుపులో ఉంచి, ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయాలి...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 1:-అభివృద్ధి పేరుతో అప్పులు చేసి ప్రజలపై భారాలు వేయవద్దని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం జిజిహెచ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేష బాబ్జి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో అత్యంత భారీ బడ్జెట్ ప్రవేశపెట్టారని, అయితే ఎన్నికల హామీల అమలకు తగిన విధంగా కేటాయింపులు లేవన్నారు. అభివృద్ధి పేరుతో లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి ప్రజలపై భారాలు వేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, ఉపాధి కల్పనకు బడ్జెట్లో కేటాయింపులు పెంచాలన్నారు. తక్షణమే నిరుద్యోగ భృతి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు భర్తీ చేయాలన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. డీఎస్సీ పోలీస్ రిక్రూట్మెంట్ వెంటనే చేపట్టాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు అదుపులో ఉంచి, ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతానికి నిధులు కేటాయించాలన్నారు.సిపిఎం నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిల గురించి బడ్జెట్లో కేటాయింపులు లేకపోవడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడానికి తగిన కృషి చేయాలన్నారు. పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పథకం ప్రారంభించాలని సిపిఎం డిమాండ్




చేస్తుందన్నారు. ప్రభుత్వ హామీలు అమలు చిత్తశుద్ధిగా చేయడానికి తగిన విధంగా కేటాయింపులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు వెంకటరమణ లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమండల పద్మ, ఏ సూరి శ్రీనివాస్, శంకర్, టి. వీరబాబు, తలుపులమ్మ, భూలక్ష్మి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి పుల్లారావు గారి సమక్షంలో -సమాద్ ఖాన్ పఠాన్ ఘనంగా జన్మదిన వేడుకలు..

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:1చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల కోసం పుట్టిన నాయకుడు మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి సమక్షంలో ఘనంగా జరిగిన చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు సమద్ ఖాన్ పఠాన్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ప్రత్తిపాటి మాట్లాడుతూ పార్టీలో ఏ పని చెప్పినా ఎంత కష్టమైనా పనైనా సరే తన శక్తికి మించిన పనైనా సరే చెప్పిన దానికన్నా ఎక్కువ చేసి చూపిస్తాడు... అందరికీ అభిమానిగా అందరిలో ఒకడిగా పార్టీకి అహర్నిశలు కృషి చేసే వారిలో ముందు వరసలో ఉంటాడు ప్రత్యర్థులను తన మాటల యుద్ధంతో ఓడించగలుగుతాడు ఏ కష్టం వచ్చినా పార్టీకి కృషి చేస్తూ అందరికి ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తేవడంలో కీలక పాత్ర పోషిస్తాడు కష్టపడే యువ నాయకుడు సమాద్ ఖాన్ ను హృదయపూర్వక అభినందిస్తున్నాను అంటూ మాట్లాడారు..యువ నాయకుడు, చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అయిన సమద్ ఖాన్ పఠాన్ గారి 44వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రతిపాటి పుల్లారావు గారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో.... పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి గారు మరియు ఐటీడీపి నుండి మరియు 19వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ రేషన్ డీలర్ల అసోసియేషన్ నుండి తీసుకువచ్చిన పుట్టినరోజు కేకులను ప్రత్తిపాటి పుల్లారావు గారి సమక్షంలో కట్ చేసి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు మహిళా మణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణ అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.... ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణ అధ్యక్షుడు సమద్ ఖాన్ పఠాన్ గారి పేరు మీద కాయలు, పండ్లు, స్వీట్స్ పంచి పెట్టారు. వారు మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించి తెలుగుదేశం పార్టీకి విశేష సేవలు అందించాలని కోరుకుంటూ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.....



# నారాయణలో మాస్టర్ అరేటర్ పోటీలు..

తూర్పుగోదావరి జిల్లా మార్చి1 నిజం చెప్తా న్యూస్ అనపర్తి పిల్లలలో దాగి ఉన్న అసామాన్యమైన అనర్గలంగా మాట్లాడే ప్రతిభను వెలికి తీసేందుకు ఏ జి ఎమ్ షేక్ అలీషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాస్టర్ అరేటర్ కార్యక్రమంలో పిల్లలు అనేక అంశాల మీద విచిత్ర వేశధారణలో వచ్చి స్టేజి పైన ఎటువంటి భయం లేకుండా మాట్లాడారు. ప్రిన్సిపాల్ నందకుమార్ మాటకున్న శక్తి గొప్పదని, విద్యార్థి వ్యక్తిత్వ నిర్మాణంలో మాట చాలా ముఖ్యమైనదని సంభాషణ నైపుణ్యం పెంచడం ద్వారా సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసి అవతలి వారిని మెప్పించి, నొప్పించి, ఆపదల నుండి తప్పించుకోగల గొప్ప వక్తలుగా మారాలని చెప్పి పిల్లల యొక్క ప్రదర్శనలను వీక్షించి విజేతలైన వారికి మెమెంటోలు అందించి వారిని అభినందించారు. ఎ.జి.యమ్ అలీషా మంచి వాక్కు సామర్థ్యంతో పోగొట్టుకున్నావన్నీ సంపాదించుకోవచ్చని, ఈ మాట్లాడగల శక్తిని గట్టి పట్టుదల, సాధనతో అభివృద్ధి చెందించవచ్చని చెప్పి విద్యార్థులలో



ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళడమే ఈ మాస్టర్ అరేటర్ ముఖ్య ఉద్దేశ్యమని దానికోసం నారాయణ విద్యాసంస్థలు ఎల్లవేళలా కృషి చేస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఆకర్షనీయమైన వేషధారణలో, చక్కని, స్పష్టమైన వకృత్వంతో అందరిని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఏడి చక్రవర్తి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం "ఐదో వ' వార్షికోత్సవంలో పాల్గొన్న: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి: 1పట్టణంలోని మారుతి నగర్ లో వున్న శ్రీ ప్రసంజనేయస్వామి దేవస్థానం 5వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా మాజీమంత్రివర్యులు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ గారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, లోక బ్రహ్మయ్య, ముల్లా కరీముల్లా, పిల్లి కోటేశ్వరరావు తదితులున్నారు.

# లింగ నిర్ధారణకు పాల్పడితే కేసులు పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:1జిల్లా స్థాయి మల్టీ మెంబెర్ అప్ప్రొప్రైట ఆథారిటీ మరియు డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సంయుక్త మీటింగ్ పలనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శంకరన్ %ఎజ% హాలు నందు తేదీ 01/03/20 25న ఉదయం 11.30 గంటలకు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆధ్యర్యం లో జరిగినది. ఈ మీటింగ్ లో కమిటీ చైర్పర్సన్ %ూ%. అరుణ్ బాబు, %×ూూ%, కలెక్టర్ మరియు జిల్లా మెజిస్టేట్ , మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుం టామని కలెక్టర్ హెచ్చరించారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని అధి కారులను ఆదేశించారు.జిల్లాలో ఇప్పటివరకు 175 ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రులు లింగ నిర్ధారణ చట్టము పరిధి కింద అనుమతులు ఇవ్వబడ్డాయని, వీరందరూ కూడా చట్ట ప్రకారము నిబంధనలకు లోబడి అన్ని రకాల రికార్డులను సక్రమంగా అమలు చేయవలసిందిగా హెచ్చరించారు.సదరు మీటింగులో జిల్లాలో కొత్తగా 2 స్కాన్ సెంటర్లకు, 2 రెన్యువల్స్ కు ,మరియు 9 మార్పులకొరకు నమోదు చేసుకున్న వారికి లింగ నిర్ధారణ చట్టం కింద అనుమతులు మంజూరు చేసినారు. సదరు మీటింగు నకు %ణతీ. దీ%.రవి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ బి. గీతాంజలి నోడల్ ఆఫీసర్, డాక్టర్ %ూ%. శోభారాణి గైనకాలజిస్ట్ సత్తెనపల్లి , డాక్టర్ లక్ష్మణరావు , చిన్న పిల్లల వైద్య నిపుణులు ,డాక్టర్ గిరిరాజు,కే సాంబశివరావు %ఎఎ. ణవఎశీ%, షైక్ ఖాజావలి మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడను జయప్రదం చేయండి



**- ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి :సిఐటీయు**

ఆదోని మార్చి 01 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్ )శనివారం స్థానిక ఎన్జీవోస్ హెూం నందు అంగన్వాడీల జిల్లా కమిటీ సమావేశం వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సిఐటీయు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, అంగన్వాడి జిల్లా కార్యదర్శి కే వెంకటమ్మలు మాట్లాడుతూ, గత ప్రభుత్వం లో 42 రోజులు సమ్మె చేస్తే దీక్షా శిబిరాలు దగ్గరకి నేడు అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు అంగన్వాడీలకు న్యాయం చేస్తామని తగిన వేతనాలు పెంచుతామని నాడు హామీలు ఇచ్చారు, ఈ హామీలు హామీలుగానే మిగిలాయి తప్ప అమలు కాలేదు అని ఆందోళన వ్యక్తం చేశారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , లోకేష్ , పవన్ కళ్యాణ్ మేం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తామని . ఇప్పుడు అమలు చేయమని ఆందోళన పోరాటాలు చేయవలసి వస్తుందని అన్నారు. ఇచ్చిన ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని గ్రాచ్యుటి అమలు చేయాలని. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సర్వీస్ లో చనిపోయిన అంగన్వాడీలకు వాళ్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కారం కోసం ఈ నెల 10వ తేదీ చలో విజయవాడను జయప్రదం చేయాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు అధ్యక్షులు తిప్పన్నా రామాంజనేయులు. అంగన్వాడి నాయకురాలు సరోజాల , లలిత, గీత సోమక్క, శ్రీదేవి, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యార్థునులకు పరీక్ష రాసే సామగ్రి పంపిణీ



చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:1నాదెండ్ల:స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రమైన నాదెండ్ల లోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 50మంది విద్యార్థునులకు పరీక్ష రాసే సామగ్రి పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, భారత ప్రభుత్వ నోటరీ, మాజీ గవర్నమెంట్ ప్లీడరు దాసరి చిట్టిబాబు పాల్గొని మాట్లాడారు. ఇందులో భాగంగా విద్యార్థినులకు జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన 'సైంటిఫిక్ టెంపర్' అనే పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు గేరా యాకోబు, షేక్ బాజీ, వడ్లనా చంద్రం, జర్రిపోతుల బుల్లిబాబు, పాఠశాల ప్రత్యేక అధికారిణి మాధవీలత, ఉపాద్యాయనులు పాల్గొన్నారు.

# నియోనటల్ అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలి



**- ఆసుపత్రి కు వెళ్లే వరకు శిశువుకు అందుబాటులో వైద్యం జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్**

**- కురవి పి హేచ్ సీ లో అవగాహనా సదస్సు నిర్వహించిన ఈ ఎం టి చంద , పైలట్ శివప్రసాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి1 (నిజం న్యూస్ ) నవజాత శిశువుల ఆపద్బాంధువు నియోనటల్ అంబులెన్సు శిశువుల సంరక్షణ కోసం అందుబాటులో అనేక సదుపాయాలు ఉన్నాయని దానిని ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని అత్యవసర వాహనాల జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్ అన్నారు. ఈ సందర్భంగా కురవి పి హేచ్ సీ లో అవగాహనా సదస్సు నిర్వహించారు.ఏఎన్ఎంలకు,ఆశా లకు మరియు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ గారికి క్లుప్తంగా సేవల గురించి వివరించారు,ఇందులో భాగంగా పిహెచ్సి నందు సాధారణ కానుపులు జరిగినప్పుడు నవజాత శిశువుల యొక్క ఆరోగ్య చెకప్ కోసము జిల్లా ఆసుపత్రికి తరలించు క్రమంలో ఇట్టి నియోనేటల్ అంబులెన్స్ నుఉపయోగించుకోవలయునని తెలపడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది న్యాయోనటిల్ అంబులెన్స్ మహబూబాబాద్ సిబ్బంది ఈఎంటి చంద పైలట్ శివప్రసాద్ పాల్గొనడం జరిగినది.

# హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ రవి నాయక్



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 01 నిజం న్యూస్మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గాలివారిగూడెం గ్రామం లో జరుగుతున్న సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని( యూనివర్సల్ ఇమ్యూనైజషన్స్ సెషన్ ) వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి సందర్శించడం జరిగింది.వాక్సిన్ కారియర్, వాక్సిన్ కండిషన్ చూడడం జరిగింది, అదేవిదంగా వాక్సిన్ డ్యూ లిస్ట్ వెరిఫికేషన్ చేయడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల వరకు పిల్లలకు మరియు ప్రతి గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా ఈ వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో మరియు ప్రతి శనివారం ప్రణాళిక ప్రకారం వివిధ గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎఎన్ఎంఎస్ చంద్రకళ,విజయ , ఆశ ఆరోగ్య కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# చిలకలూరిపేట రైల్వేలైన్ అంశం అసెంబ్లీలో ప్రస్తావిస్తా

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

**- రైల్వేలైన్ సాధన చిలకలూరిపేట ప్రజల చిరకాల వాంఛ**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:1చిలకలూరిపేట:ప్రజల ఆకాంక్షల మేర కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ముందంజలో ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శనివారం రైల్వే సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలసి రైల్వేలైన్ అంశాన్ని జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ అత్యవసరమని, కూటమి ప్రభుత్వం రైల్వేలైన్ అంశంపై కూడా సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలోనే తాను రైల్వే లైన్ ఏర్పాటు విషయంలో మద్దతు తెలియజేశానని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, పర్యాటక కేంద్రం కొండవీడు మరింతగా అభివృద్ధి జరగ నుందని వెల్లడించారు. విస్తరించే పరిశ్రమలకు, పెరిగే పర్యాటకులకు రైల్వే లైన్ వలన ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించి, పేట ప్రజల చిరకాల వాంఛ రైల్వే లైన్ ఏర్పాటుకు సహకరిస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైల్వే లైన్ సాధన సమితి కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ చిలకలూరిపేటకు రైల్వేలైన్ ఏర్పాటు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్చంధ సంస్థలు, ప్రజా సంఘాల నాయకులు, పారిశ్రామికవేత్తలు సైతం సంఘీభావం ప్రకటించారని వెల్లడించారు. ఈ అంశంపై ముందడుగు పడాలంటే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం, కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగుతున్న నేపథ్యంలో రైల్వేలైన్



సాధన విషయంలో ముందడుగు పడనుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్చార్జి కార్యదర్శి తాల్లూరి బాబురావు, సీపీఐ నాయకురాలు చేరుకుపల్లి నిర్మల, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఆడపా మోహన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి: 1జిల్లా పోలీసు విభాగం %ణూ=%(డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్) నందు పనిచేస్తూ పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ని ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐ.పి.ఎస్.పల్నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు ఈరోజు (28.02.2025) పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యోగ విరమణ చేసిన %ూ= ఎజ% 469 బాల. బ్రహ్మానంద రెడ్డి ని వారి కుటుంబ సభ్యులతో కలిపి జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐ.పి.ఎస్., సాలువ కప్పి ఘనముగా సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ... పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడినారు. వారి భావి జీవితం నిండు నూరేళ్లుఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, హృదయపూర్వక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసినారు. మరియు ఉద్యోగ విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి తనను కలవచ్చని భరోసా ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు %ూ=% అడిషనల్ ఎస్పీ %ు%. సత్తి రాజు ,%ూ=% డి.ఎస్.పి మహాత్మా గాంధీ రెడ్డి , ఆర్ఐ వెల్ఫేర్ %ూ%.గోపీనాథ్ , %ూ ఖ.ఎ.ఎ% రామారావు , మరియు ఆంధ్ర ప్రదేశ్ పోలీసు అధికారుల సంఘం పల్నాడు జిల్లా



ప్రెసిడెంట్ %ు%.మాణిక్యాల రావు పాల్గొన్నారు.

# సెలూన్ షాపుల ఉచిత విద్యుత్తు కోసం బడ్జెట్లో నిధులు కేటాయించినందుకు..

**- హర్షం వ్యక్తం చేసిన ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య ఆంధ్రప్రదేశ్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చ్ 1:నాయిబ్రాహ్మణుల సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్ అందించేలా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వార్షిక బడ్జెట్లో ప్రస్తావించడం పట్ల ధన్వంతరి నాయిబ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సుందరపల్లి వివిఎస్ గోపాలకృష్ణ హర్షం వ్యక్తంచేసారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నాయిబ్రాహ్మణుల సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ గురించి బడ్జెట్ లో కేటాయింపులు చేసి, హామీ నిలబెట్టుకున్నందుకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి , ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ కి, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత విద్యుత్తు అమలుకు నిధులు మంజూరు కావడంతో రాష్ట్రంలో ఉన్న సెలూన్ షాపులు వారందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని సెలూన్ షాపులు ఉన్న నాయీ బ్రాహ్మణులు అందరికీ ఈ పథకం వర్తిస్తుందని గోపాలకృష్ణ తెలియజేసారు. అందుచేత షాపులు ఉన్నవారు అందరూ ఎలక్ట్రికల్ ఆఫీసులో అప్లై చేసుకోవాలని సూచించారు. విద్యుత్ కార్యాలయంలో జె ఈ ని కలసి ఆధార్ కార్డు.. రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయపు ధ్రువపత్రం, లేబర్ సర్టిఫికెట్, ఫోన్ నం, కరెంట్ బిల్లు జిరాక్స్ తీసుకుని కరెంట్ ఆఫీస్ లో దరఖాస్తుతో పాటు అందజేయాలని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో 150 యూనిట్లకు జీఓ ఇచ్చిన కానీ చాలా రోజులు సదరు జీ ఓ ను మూలన పడకేయించినారని జీ ఓ కాపీ తీసుకొని అప్పటి ఏ పీ ఈ పీడీసీఎల్ సి యమ్ డి ని కలసి వివరాలు తెలియజేసిన ఇచ్చినప్పటికి అరకొరగా నిధులు మంజూరు చేసి పూర్తిస్థాయిలో అమలుచేయకుండా నిర్వీర్యం చేసిన జగన్మోహనరేడ్డి ని ఏమనాలి గోపాలకృష్ణ ప్రశ్నించినారు కూటమి ప్రభుత్వంలో 250 ఉచిత విద్యుత్ మంజూరు చేయడమే కాకుండా రాష్ట్ర వార్షిక బడ్జెట్లో నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు అదేవిధంగా బ్యాండ్



కళాకారులకు వారి వారి వృత్తి నైపుణ్యాన్ని పెంచుకొని షాపులు నవీకరణ చేసుకొనుటకు బ్యాండ్ సామాన్లు కొనుగోలు చేయుటకు పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలను కూడా మంజూరు చేసి ఆదుకోవాలని గోపాలకృష్ణ తెలియజేశారు

# మార్చ్ ఒకటవ తేదీ నుండి న్యూ సెంట్రల్ మోటర్ వెహికల్ యాక్ట్ అమలు:- ఎస్సై వీ రవిచంద్ర కుమార్

నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి 01తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం:- మార్చ్ ఒకటో తేదీ నుండి న్యూ సెంట్రల్ మోటర్ వెహికల్ యాక్ట్ అమల్లోకి వచ్చిందని బిక్కవోలు ఎస్సై వీ రవిచంద్ర కుమార్ తెలియజేశారు వాహనదారులు నిబంధనలు ఉల్లంఘించిన,సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన కొత్త చట్టం ప్రకారం జరుమానాలు మరియు జైలుశిక్షలు కూడా పడవచ్చని చెప్పారు ఈ యాక్ట్ ప్రకారం హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే మొదటిసారి రూ1000 జరిమానా మరియు మూడు నెలలు లైసెన్స్ రద్దు, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ లేకుండా వాహనం నడిపితే 1000 రూపాయలు ఫైన్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మరియు లైసెన్స్ లేకుండా వాహనములు అనధికారికంగా ఉపయోగించడానికి అనుమతి ఇచ్చిన రూ5000 జరిమానా మూడు నెలలు జైలు శిక్ష, తక్కువవయసుగల వారు వాహనములు నడిపితే సంరక్షకులు, యజమాని తప్పు చేసినవారిగా గుర్తించబడతారు,రూ25000 జరిమాన మూడు సంవత్సరాలు జైలు శిక్ష, ఒక సంవత్సరం వరకు వాహన రిజిస్ట్రేషన్ రద్దు మరియు 25 సంవత్సరాల వరకు లైసెన్స్ పొందేందుకు అనార్హులు, ప్రమాదకరమైన డ్రైవింగ్ మరియు సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారికి మొదటి నేరముగా రూ1500 జరిమానా రెండవసారి నేరం కింద పదివేలరూపాయలు జరిమానా, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాల నడిపిన వారికి రూ2000 జరిమానా మూడు నెలలు జైలు శిక్ష ఒక్కొక్కసారి రెండు వర్తిస్తాయి, పునరావతం చేస్తే రూ4000 జరిమానా, ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ ప్రయత్నిస్తే వెయ్యి రూపాయలు జరిమానా లేదా మూడు నెలలు లైసెన్స్ రద్దు, అతివేగంగా వాహనం నడిపే వారికి వెయ్యి నుండి రూ2000 వరకు జరిమానా, నెంబర్ ప్లేట్ సరిగ్గా లేకుండా వాహనం నడిపిన వారికి మొదటిసారి 300 పునరావతం చేస్తే 750 జరుమాన, ప్రయాణికులను ఎక్కువ మంది ఎక్కించుకుని వాహనాలు నడిపితే వాహనంలో ఉన్న మనిషికి రెండు వందల చొప్పున జరిమానా, శబ్ద కాలుష్యం చేస్తూ వాహనం నడిపిన వారికి



రూ1500 నుండి రూ3000 రూపాయల వరకు జరిమానా, అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తే రూ750 నుండి రూ1000 రూపాయల వరకు జరిమాను మద్యం సేవించు వాహనాలు నడిపితే పదివేల జరుమాన లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండు, పునరావతం చేస్తే రూ15,000 జరిమానా లేదా రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా రెండు శిక్షలు, నిర్లక్ష్య పద్ధతిలో వాహనం నడపడం మానవ జీవితానికి ప్రమాదం కలగజేసిన వారికి వెయ్యి రూపాయలు జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష లేదా రెండును విధిస్తారని పైన చెప్పిన ఆంక్షలు అని పాటిస్తూ ట్రాఫిక్ ఆటంకం కలగకుండా సహకరిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ చేస్తూ పోలీస్ వారికి సహకరించాలని ఎస్సై రవిచంద్ర కుమార్ ప్రజలను కోరారు

# మత తత్వ శక్తుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అంబేద్కర్ కోనసీమ జిల్లా): అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట జయంతి నగర్ లో స్వర్గీయ నేలపూడి సూరన్న 30 వ వర్ధంతి సందర్భం గా సిపిఐ జిల్లా కార్యదర్శి కె సత్తిబాబు అద్యక్షతన జరిగిన బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభ కు ముఖ్య అతిథి గా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ మాతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవాలన్నారు. దేశంలో 146 కోట్ల మంది ప్రజలు కుల మత వర్గ భాషా భేదం లేకుండా 75 ఏళ్లుగా ఐక్యంగా జీవిస్తున్నారంటే అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాంగం కారణమన్నారు. దేశం గర్వించే రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి చేసేందుకు కుట్ర చేస్తోందని హెూంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని కించపరిచేలా మాట్లాడారని ప్రధాని ఆయన వ్యాఖ్యల్ని ఖండించకుండా సమర్ధించారని రామకృష్ణ విమర్శించారు. దీనిని సమాజంలో వున్న ఎస్సీ బీసీ లు సంఘటితంగా పనిచేసి పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యడ దేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి, దేవ రాజేంద్ర ప్రసాద్ శీలం వెంకటేష్ పితాని ఆనందరావు, నేలపూడి స్టాలిన్ బాబు, గిరిబాబు ఎన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు



# రాజలింగమూర్తి మరణం భూపాలపల్లికి తీరని లోటు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 1: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు గ్రామంలో దారుణ హత్యకు గురైన, సామాజికవేత్త మరియు భూపాలపల్లి మున్సిపాలిటీలోని 15వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి కుటుంబాన్ని, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు (ఎస్పీకే సాగర్) శనివారం నాడు పరామర్శించడం జరిగింది. తప్పు చేసింది ఎంతటి వారైనా ప్రభుత్వం వదిలిపెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని మరియు ఈ కేసును సిబిసిఐడి తో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూయించి తక్షణమే చర్యలకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హత్య రాజకీయాలు సమాజానికి మంచిది కాదు ఇది మంచి అలవాటు కాదు దీని తక్షణమే పోలీసు అధికారులు ప్రభుత్వము అడ్డుకట్ట వేయాలి అని తెలియజేస్తూ ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని అన్నివేళలా తమ కుటుంబానికి మా వంతుగా అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేయడమైనది. భగవంతుడు రాజలింగమూర్తి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అని ఎస్పికే సాగర్ తెలియజేయడం జరిగింది.

# విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన బిట్స్ విద్యార్థులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 1: భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా వరంగల్ లోని భద్రకాళి దేవాలయం మరియు కాకతీయ జూ పార్క్ కి వెళ్లారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసిక మరియు శారీరక ఉల్లాసానికి విజ్ఞాన విహార యాత్రలు ఎంతో ఉపకరిస్తాయని ,విజ్ఞానాన్ని పెంపొందించడం కాకుండా సంతోషంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. దానిలో భాగంగానే ఈ విజ్ఞాన విహారయాత్రకు విద్యార్థులను తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ విజ్ఞాన విహారయాత్రలో భాగంగా యూకేజీ నుండి 4వ తరగతి విద్యార్థుల వరకు తీసుకువెళ్లామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ యాత్రలో పాలుపంచుకున్నారు.

# వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుకు కృత్ఞతగా ప్రధాని మోదీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం



తొర్రూరు మార్చ్ 01(నిజం చెప్పుతాం)వరంగల్ విమానశ్రయ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం నిధులు మంజూరి చేయడంతో బిజెపి తొర్రూరు అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో తొర్రూరు బస్టాండ్ సెంటర్ లో ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సీ కి కృత్ఞతగా పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి తొర్రూరు అర్బన్ మండల అధ్యక్షుడు పైండ్ల రాజేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రధాత ప్రధాని నరేంద్ర మోదీ 450 కోట్ల రూపాయల నిధులను మంజూరి చేయడం హర్షదాయకం అని అన్నారు ఉమ్మడి వరంగల్ జిల్లా లో ప్రత్యేక్షంగా పరోక్షంగా సుమారు ఐదువెల మందికి ఉపాధి అవకాశలు మెరుగుపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్ అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్ బిజెపి జిల్లా నాయకులు పల్లె కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు,రచ్చ కుమార్ అలిసేరి రవిబాబు శీలం శ్రీనాథ్,జలగం రవి విజయ్ కుమార్ ,రాజ్ కుమార్ ,భరత్ సంతోష్, శివ గంధం రాజు నడిగడ్డ సందీప్ నూకల నవీన్ , సందెల శ్రీను , రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బంచరాయితండ గ్రామానికి న్యాయం ఎప్పుడు?

**- 80 లక్షల బీటీ రహదారి నిర్మాణం నిలిచిపోయిన ఘటనపై ప్రజల ఆగ్రహం**
**- ప్రభుత్వ నిధులు ఏకాకిగా వదిలేశారు?**
**- గుత్తేదారి పనులు పూర్తి చేయకపోతే అతనిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?**
**- అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు మౌనంగా ఉన్నారు?**
**- తక్షణమే గుత్తేదారు బడ్డి వెంకటరెడ్డి రోడ్డు పనులను చేపట్టాలి...**
**- బానోత్ దేవేందర్ నాయక్ మాలోత్ సూధకర్ నాయక్ డిమాండ్.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 01, (నిజం న్యూస్)కురవి మండలం, కొత్తూరు (జి) శివారు బంచరాయితండ గ్రామంలోని ప్రధాన రహదారి నిర్మాణం విషయంలో గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2023-24 ఎస్డీఎఫ్ నిధుల నుంచి 80 లక్షల రూపాయలు మంజూరు చేయబడిన బీటీ రహదారి పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. 2023 అక్టోబర్ 4న శంకుస్థాపన చేసినప్పటికీ, పనులు తాత్కాలికంగా ప్రారంభమై మళ్లీ నిలిచిపోయాయి.గ్రామ ప్రజల ఆవేదన, “ప్రశ్నిస్తేనే పనులు చేస్తారా?” అంటూ స్థానిక నాయకులు బానోత్ దేవేందర్, మాలోత్ సూధకర్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారుగుత్తేదారి నిర్లక్ష్యం - ప్రజల సహనం కరిగిపోయింది. మాలోత్ సూధకర్, బానోత్ దేవేందర్:రోడ్డు నిర్మాణానికి కేటాయించిన నిధులతో పూర్తి స్థాయిలో పనులు జరగాల్సిన చోట, గుత్తేదారు బండి వెంకటరెడ్డి మాత్రం ప్రాథమిక స్థాయిలో కొంత భూసంస్కరణ చేసి పని అర్ధంతరంగా నిలిపేశారు. జేసీబీ సహాయంతో రహదారి పై భాగాన్ని చదును చేయించినప్పటికీ, నాణ్యమై మట్టిని తెప్పించి స్థిరమైన రోడ్డు నిర్మాణం జరగలేదు.గ్రామ ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ గుత్తేదారి మాత్రం మళ్లీ మళ్లీ చిన్న పనులు చేసి చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇది ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ఓ స్పష్టమైన ఉదాహరణగా గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారుఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఎక్కడ? ఎన్నికల ముందు గ్రామంలో, ఇప్పుడు దూరం?ఎన్నికల ముందు ఓట్ల కోసం వచ్చిన నాయకులు, ఇప్పుడు సమస్యలపై ఎందుకు స్పందించడం లేదు? అంటూ గ్రామస్తులు ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌ను ప్రశ్నిస్తున్నారు. “ఓట్లు వేసిన ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు.. ఇది ఏవిధమైన ప్రజాస్వామ్యం?” అంటూ దేవేందర్ నిలదీశారు. బంచరాయితండ గ్రామ ప్రజలు “ఎన్నికల ముందు మమ్మల్ని మోసం చేసి, ఇప్పుడు పట్టించుకోకుండా ఉండటాన్ని సహించం” అని హెచ్చరించారు. పని పూర్తయ్యేంత వరకు మా గ్రామం నుంచి గుత్తేదారి వెళ్ళిపోవడం లేదు. ప్రజా ప్రతినిధులు స్పందించకపోతే ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తాం!” అని బహిరంగంగా ప్రకటించారు80 లక్షల నిధులు మంజూరు అయ్యాయి.. కానీ రోడ్డు నిర్మాణం ఎక్కడ?.మాతోత్ సుధాకర్80 లక్షల నిధులు ప్రభుత్వం కేటాయించినప్పటికీ, పనులు పూర్తికాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ నిధులను సరైన విధంగా ఉపయోగించారా? అధికారుల ప్రమేయం లేకుండా గుత్తేదారి ఇలా పని నిలిపివేయగలడా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని ప్రశ్నిస్తున్నారు.ఎమ్మెల్యే కాకముందు వచ్చిన రామచంద్రనాయక్ ఎమ్మెల్యే అయినప్పుడు బంచరాయితండ దారి ఎందుకు మరిచారు..ఎమ్మెల్యే కానప్పుడు రామచంద్రనాయక్ బంచరాయితండ లో ఎవరైనా మృతి చెందిన అనారోగ్యం పాలైన వారిని పరామర్శించడానికి మరియు భోగ్ బండారు కార్యక్రమం ఇతర చిన్న చిన్న కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఎమ్మెల్యే అయినప్పుడు బంచరాయితండ దారి ఎందుకు మరిచారు. బంచరాయితండ ఓట్లు మీకు లెక్కింపులకు రాలేదా? అని గ్రామస్తులు నిలదీస్తున్నారు.ప్రభుత్వానికి, అధికారులకు ప్రజల హితవు - వెంటనే స్పందించండి!ఈ రహదారి పనులు తక్షణమే ప్రారంభం కావాలి. దీనికి సంబంధించిన గుత్తేదారి బండి వెంకటరెడ్డిపై చర్యలు తీసుకోవాలి. అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ప్రజలు ప్రశ్నిస్తేనే పనులు కదిలే పరిస్థితి వద్దు! పని ఆలస్యం అయితే - ప్రజలు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడిస్తారని హెచ్చరించారు. ప్రభుత్వం నిద్ర లేచి, పనులను వెంటనే పూర్తిచేయాల్సిన అవసరం ఉంది.

# నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్(ఎన్ డి పి సి-యాక్ట్) గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 01, (నిజం న్యూస్) మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, ఆదేశానూసరంగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంమహబూబాబాద్ నందు, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్- మహబూబాబాద్ నందు నిర్వహించినటువంటి నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్ (ఎన్డీపీసీ) విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఉమెన్ పి ఎస్ ఎస్ ఐ ఆనందం , షీ టీం సిబ్బంది హాజరైనారు.ఈ అవగాహన కార్యక్రమం నందు ఉమెన్ పి ఎస్, షీ టీం ఎస్ ఐ హెచ్.ఆనందం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోనార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్ స్టెన్సెస్(ఎన్ డి పి సి-యాక్ట్) గురించివిద్యార్థినివిద్యార్థులకు వివరిస్తూ,మాదకద్రవ్యాల నిరోధానికి ఈ ఎన్ డి పి ఎస్ చట్టం ను 1985 చట్టం చేశారని ,1986 నుండి ఈ చట్టం అమల్లో ఉందని,గంజాయి సహ ఇతర మాదక ద్రవ్యాలైన నల్ల మందు, కొకైన్, హెరాయిన్, చరస్, మార్ఫిన్, ఎల్ ఎస్ డి వంటి నిషేధిత మాదకద్రవ్యాల ఉ త ఎ తి , విక్రయం,కొనుగోలు,రవాణా,ఎగుమతి,దిగుమతి,ప్రేరేపించడం ,కుట్ర చేయడం వంటివి నేరాలుగా పరిగణిస్తారు.ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరం చేశాడని పోలీసులు ప్రాసిక్యూషన్ నిరూపించాల్సి ఉంటుంది.ఒకవేళ ఎవరైనా ఎన్ డి పి ఎస్ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తే.. వారు తాము నేరం చేయలేదని.నిరూపించుకోవాల్సి ఉంటుంది.ఒకవేళ ఈ కేసుల్లో ఇరుక్కుంటే బెయిల్ రావడం చాలా కష్టమనే చెప్పాలి. కొంతమంది తెలిసి కేసుల్లో ఇరుక్కుంటారు. మరికొందరు తెలియక చిక్కుల్లో పడుతున్నారు.రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది.రాష్ట్ర పోలీసు వ్యవస్థ స్పెషల్ కోర్సులను ఏర్పాటుచేసి ఇటువంటి మాదక ద్రవ్యాలు రవాణా వినియోగం సాగు మొదలగున వాటిపై ప్రత్యేక నిగా ఉంచుతుంది. ఈ కేసుల్లో ఉన్నవారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారు అధికారులు.ఇటువంటి కేసుల్లో నిందితులకు 10 నుండి 20 సంవత్సరాల జైలు శిక్ష జరిమానా కూడా విధించడం జరుగుతుంది.ఈ గంజాయి మాదకద్రవ్యాల కేసుల్లో ఒక్కసారి అరెస్టు అయితే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నిర్వహించే నేషనల్ ఇంటిగ్రేటెడ్ డేటాబేస్ ఆన్ అరెస్టేడ్ నార్కో- అ-పెండర్స్( నిధాన్) పోర్టల్ లో పేరు నమోదయిపోతుంది దాంతో వారికి పాస్పోర్ట్ జారీ చేయరు దాంతో విదేశీ యానం ఆశలకునీళ్లోదులుకోవాల్సిందే.ఇలాంటి మాదకద్రవ్యాలు అలవాటు పడిన విద్యార్థులు యువకులు చదువులని వదిలేసి, సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు. ఒకసారి దీనికి బానిసలు అయిన తర్వాత ఈ మాదక ద్రవ్యాలను సంపాదించడానికి ఎంతటి అకృత్యాలను చేయడానికి అయినా వెనకాడరు.కావున విద్యార్థులందరూ ఇటువంటి మాదకద్రవ్యాల సేవనం ఉచ్చులో పడకుండా తమ భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించే చదువు పైన దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు.గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను ఎవరైనా మీ పరిసర ప్రాంతాల్లో వినియోగించిన రవాణా చేసిన ఉత్పత్తి చేసిన ఇతరులను సేవించమని ప్రేరేపించిన కుట్ర అట్టి సమాచారాన్ని పోలీసులకి తెలపడం ద్వారా మాదకద్రవ్యాల నిరోధాన్ని ఆపడంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.అవగాహన కార్యక్రమం నందు గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లీలాదేవి నర్సింగ్ కాలేజ్ అధ్యాపక బృందం,గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు.షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్...

**- మహబూబాబాద్ టౌన్, సి సి ఎస్ పోలీసులు,**
**- నిందుతుని వద్ద నుండి రూ.లు 8,500/- విలువ గల కిరాణా సామాన్లు, రూ.లు 1800/- నగదు, ఒక సెల్ ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం.**
**- పెండ్యాల దేవేందర్, టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 01, (నిజం న్యూస్)గత కొంత కాలం నుండి మహబూబాబాద్, మరిపెడ, తిరుమలాయపాలెం ప్రాంతాలలో ఫెర్టిలైజర్ షాపులు, కిరాణా షాపులను టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేస్తున్న తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా హెచ్/ ఓ మహమ్మదాపురం కు చెందిన ఇస్లావత్ సురేష్ అనునతనిని పట్టుకున్న మహబూబాబాద్ టౌన్, సి సి ఎస్ పోలీసులు.ఇస్లావత్ సురేష్ అనునతను తాగుడుకు బానిస అయినాడు. ఇతను తాగుడుకి బానిస అవడంతో ఇతనిని తన తల్లిదండ్రులు పెళ్ళాం కూడా పట్టించుకునేవారు కాదు. ఇంట్లో తల్లిదండ్రులు భార్య తాగుటకు డబ్బులు ఇవ్వకపోవడంతో తాళం వేసి ఉన్న షాపులను టార్గెట్ చేసుకొని గత సంవత్సరం మహబూబాబాద్ పట్టణంలోని కాసం ఫ్యాషన్ మాల్ లో దొంగతనం చేశాడు. అంతేకాకుండా వివేకానంద సెంటర్ లో ఉన్న వాసవి కిరాణం షాపు, నెహ్రూ సెంటర్ లో ఉన్న శ్రీ బాలాజీ కిరాణం మరియు డ్రై ఫ్రూట్ షాపు, మరిపెడ బంగ్లాలోని నాగార్జున ఫెర్టిలైజర్ షాపు, దనలక్ష్మి ఐరన్ షాపు , తిరుమలాయపాలెం లోని ఒక ఇంటిలో దొంగతనాలు చేయడం జరిగింది. ఇతను ఇల్లు, షాపుల తాళాలు పగులగోట్టడానికి స్క్రూ డ్రైవర్ లను ఉపయోగించేవాడు. దొంగతనం చేసిన డబ్బులు తన తాగుడుకు ఉపయోగించేవాడు. అదేమాదిరి గత నెల 20 వ తారీఖున నెహ్రూ సెంటర్ లో ఉన్న శ్రీ బాలాజీ కిరాణం మరియు డ్రై ఫ్రూట్ షాపులో బాదం, పిస్తా, ఖాజు వంటి ఇతర కిరాణా వస్తువులను దొంగిలించుకొని పోయి, వాటిలో కొన్నింటిని తన తాగుడుకు డబ్బులు అవసరం అయి అమ్మగా, మిగిలిన కిరాణా వస్తువులను కూడా ఈ రోజు మహబూబాబాద్ లో అమ్ముటకు వస్తుండగా, కురవి గెట్ దగ్గర వాహనాల తనిఖీ చేస్తున్న మహబూబాబాద్ టౌన్, సిసిఎస్ పోలీసులు అతన్ని పట్టుకోవడం జరిగింది. అతని పై ఖమ్మ, వరంగల్, విజయవాడ వంటి ప్రాంతాలలో కూడా కేసులు ఉన్నట్లు తెలిసింది.ంనిందితుని వివరములు ఇస్లావత్ సురేష్ తండ్రి: బొంది, వయసు: 35సం.లు, కులం:లంబాడ, వృత్తి: కూలి/ వ్యవసాయం, గ్రామం: ఇస్లావత్ తండా, హెచ్/ ఓ మహమ్మదాపురం, తిరుమలాయిపాలెం మండలం, ఖమ్మం జిల్లా స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరములు:1) 8,500/- విలువ గల కిరాణా సామాన్లు2) హోండా యాక్టివా టూవీలర్3) సెల్ ఫోన్4) నెట్ కాష్ 1800/-నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న సీసీఐ ఇన్స్పెక్టర్ బి. హతిరాం, మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ పెండ్యాల. దేవేందర్, సి సి ఎస్ ఎస్ ఐ లు ఎస్.కె తాహెర్ బాబా, బి. గోపి, మహబూబాబాద్ టౌన్ ఎస్సై లు కె. శివ, బి. విజయ్ కుమార్, సిసిఎస్ సిబ్బంది, టౌన్ సిబ్బందిని మహబూబాబాద్ డి.ఎస్.పి. ఎన్. తిరుపతి రావు అభినందించనైనది.

## ఏప్రిల్ 27న ఎస్ ఎస్ బి ఎం యుద్ధభేరి మహాసభకు కదలి రావాలి

**- ఎస్ ఎస్ బి ఎం జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్**

వరంగల్ ప్రతినిధి మార్చి 1 నిజం చెపుతా%శీ%హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎస్ ఎస్ బి ఎం జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ ప్రెస్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ 27న ఎస్ఎస్బిఎస్ యుద్ధభేరి మహాసభకు ప్రజలు స్వచ్ఛందంగా కదలి రావాలని ఈ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ అనగారిన వర్గాల ప్రజలందరూ కదలి రావాలని మొట్టమొదటిసారిగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అందరినీ ఒకే తాటి మీదికి తీసుకువచ్చే ఈ మహాసభను విజయవంతం చేయాలని ఎస్ఎస్బీఎం జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ ప్రెస్ క్లబ్ సమావేశంలో తెలియజేయడం జరిగింది




## మాదిగ అమరవీరులకు ఘనమైన నివాళులు

వరంగల్ ప్రతినిధి మార్చి 1 నిజం చెప్తాతా%శీ%వరంగల్ సంగెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నేడు మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ సంఘ మండల అధ్యక్షులు దామెర కిషోర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించుకుని నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు చాతర్ల రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరులో అమరులైన అమరవీరులకు వర్గీకరణను అంకితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమరుల సాక్షిగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో సవరణ చేసే న్యాయబద్ధంగా శాస్త్రీయంగా ఈ బి సి డి లు గా నాలుగు కేటగిరీలుగా చేసే ఎస్సీలలో ఉండే 59 ఉప కులాలకు వారి జనాభా తమాషా ప్రకారం ఎవరి పాట వారికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గుండేటు బాబు మాజీ సర్పంచ్ శరత్ గౌడ్ ఉపసర్పంచి ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోడూరు రాజు మాదిగ వేల్పుల ఆంజనేయులు మాదిగ మెట్టుపల్లి ఏలియా మాదిగ చిర్రా బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు



## జడ్పీహెచ్ఎస్ చింతపల్లి పాఠశాలకు 30 వేల రూపాయల ఫర్నిచర్ అందజేత



**- పాఠశాలప్రధానోపాధ్యాయులు బానోతు శంకర్ నాయక్.**
**- ఫర్నిచర్ ను అందజేసిన దాతలు, రామచంద్ర రెడ్డి మినరల్స్ యజమాని కే, విజయేందర్ రెడ్డి,**


స్టేట్ బ్యూరో, మార్చ్ 01, (నిజం న్యూస్)జెడ్ పి హెచ్ ఎస్ చింతపల్లి పాఠశాలకు రామచంద్రారెడ్డి మినరల్స్ యజమాని కె విజయేందర్ రెడ్డి 01/03/ 2025న .(30000) 30 వేల రూపాయల విలువగల ఫర్నిచర్ ను అందించడంజరిగింది.పాఠశాలప్రధానోపాధ్యాయులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, మా పాఠశాల సౌకర్యార్థం మాకు ఫర్నిచర్ అందించినటువంటి ఎన్. రామచంద్రారెడ్డి, మినరల్స్ యాజమాన్యం విజయేందర్ రెడ్డి కి మా పాఠశాల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలుతెలియజేస్తున్నాను.పాఠశాలకు అందజేసిన ఫర్నిచర్ వివరాలు 5 లాంగ్ ఆఫీస్ టేబుల్స్ (6 )%వా% టైపు చైర్స్ అందజేయడం జరిగింది అంతేకాకుండా పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షకు అవసరమైన సామాగ్రి అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ చింతపల్లి ఏ ఏ పి సి చైర్మన్ రమణమ్మ , మేకల శ్రీనివాస్ , సాయి ,కృష్ణ , యాకూబ్, గ్రామ పెద్దలు నరసయ్య ,రంగన్న గౌడ్ , మహేష్, మధు, పాఠశాల ఉపాధ్యాయబృందం ,విద్యార్థులు పాల్గొన్నారు.

## హీరోయిన్ కు వయసు అయిపోతే ఒప్పుకోరు

దక్షిణాది సినీ పరిశ్రమపై ప్రముఖ సినీ నటి జ్యోతిక కీలక వ్యాఖ్యలు చేశారు. సౌత్ లో చాలా మంది డైరెక్టర్లు హీరోల కోసమే కథలు రాసుకుంటారని ఆమె అన్నారు. వయసు పెరిగినా, వారిని జనాలు హీరోలుగా ఒప్పుకుంటారని... హీరోయిన్ల వయసు పెరిగితే అస్సలు ఒప్పుకోరని చెప్పారు. తాను నటించిన వెబ్ సిరీస్ 'దబ్బా కార్టెల్' నిన్న నెట్ ఫ్లిక్స్ లో విడుదలయింది. ఈ సిరీస్ ప్రమోషన్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తనకు 28 ఏళ్ల వయసులో పిల్లలు పుట్టారని... ఆ తర్వాత విభిన్న పాత్రలు చేసుకుంటూ వస్తున్నానని జ్యోతిక తెలిపారు. అప్పటి నుంచి స్టార్ హీరోలతో కలిసి నటించలేదని చెప్పారు. సౌత్ లోని ఇతర ఇండస్ట్రీల గురించి తాను చెప్పలేను కానీ... తమిళ్ ఇండస్ట్రీలో మాత్రం హీరోయిన్ కు వయసును అడ్డుగా చూస్తారని అన్నారు. అలాంటప్పుడు మనమే కొత్త డైరెక్టర్లతో పని చేస్తూ కెరీర్ ను నిర్మించుకోవాలని చెప్పారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

**- నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు.**
**- సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరేట్ చేయాలి.**
**- మార్చి 01 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి... నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ.**
**- యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉ పయోగపడుతాయి.**
**- సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్. లను తయారు చేయాలి.**
**- యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పి.ఆర్.శాఖ కార్యదర్శి. పంచాయతీరాజ్ కార్యదర్శి, దివ్య.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 01, (నిజం న్యూస్)ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు.శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడంజరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాలనిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, వివోఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారుజిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.0ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మధుసూదన రాజు, డి.డబ్ల్యూ.ఓ. ధనమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంజ్యాజి నాయక్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన

**- శేష జీవితం ఎల్ హెచ్ పి ఎస్ అభివృద్ధికి కృషి చేయాలని సూచన... ప్రముఖ డాక్టర్ నెహ్రూ నాయక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 01, (నిజం న్యూస్).భారతీయ జీవిత బీమా సంస్థలో 2012లో సబ్ స్టార్ గా విధుల్లో చేరి అంచెలంచెలుగా ఎదిగి హెచ్ జి ఏ హోదాలో మాలోతు మంజీయజీ నాయక్ శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ సభలో మానుకోట పట్టణ ప్రముఖ డాక్టర్ నెహ్రూ నాయక్ మాట్లాడుతూ, ఎంతో కష్టపడి తండా నుండి ఎదిగి వచ్చి, భారతీయ జీవిత బీమా సంస్థలో పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకొని శుక్రవారం పదవి విరమణ పొందిన మంజాజీ నాయక్ కి ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఎల్ హెచ్ పి ఎస్ ఉద్యమంలో బెల్లయ్య నాయక్ తో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. లంబాడీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ, అటు ఉద్యోగ హక్కుల కోసం, ఇటు లంబాడీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి మంజీయజీ నాయక్ అని అన్నారు. ఇప్పుడు పదవీ విరమణ పొందిన తర్వాత, ఎల్ హెచ్ పి ఎస్ అభివృద్ధి కొరకు పాటుపడాలని కోరారు. శేష జీవితం అంతా ప్రజల కోసం పనిచేయాలని, లంబాడీల హక్కుల కోసం, పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. మంజాజి నాయక్ కు నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు అజ్మీర శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ మంగీలాల్, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవి నాయక్, సేవాలాల్ సేన నాయకుడు బాదావత్ సురేష్, భీమా నాయక్, , తదితర కుల సంఘాల ప్రజా సంఘాల నాయకులు, పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు బందోబస్తు ఏర్పాట్లు

**- జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్,చౌహాన్ ఐపిఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 01 (నిజం చెపుతాం)ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా శనివారం రోజు జోగులాంబ జూన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహాన్ ఐపిఎస్ జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు . వనపర్తి జిల్లాలో సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా పాలిటెక్నిక్ కళాశాల హెలిప్యాడ్ నుండి జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల వరకు వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. (బహిరంగ సభకు) పబ్లిక్ మీటింగ్ కు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పబ్లిక్ మీటింగ్ వచ్చే వారికీ వనపర్తి ఆర్టిసి బస్ డిపోలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని పబ్లిక్ మీటింగ్కు వచ్చే వారు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే డయల్100 కి ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.





# రానున్న బడ్జెట్లో బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలి

హుజూర్ నగర్ మార్చి 1 నిజం చెపుతాం న్యూస్ బీసీ హక్కులసాధన సమితిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండత్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో బీసీ కార్పొరేషన్లకు బడ్జెట్ కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు చేశారు శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్లో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లకు విధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారని రాష్ట్రంలో ఉత్పత్తి కులాలైన బీసీల వారి వెనుకబాటు తనం అంతం కావాలంటే వారికి ప్రభుత్వం ఆర్థికంగా రాజకీయంగా ప్రభుత్వాలు అండగా నిలవాలని, అందుకు ఏకైక మార్గం దేశ వ్యాపితంగా కుల గణన చేపట్టి ఆయా జనాభా నిష్పత్తుల ప్రకారం వారికి చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించడంతోపాటు విద్య వైద్య ఉపాధి రంగాల్లో మరియు బడ్జెట్లో జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కులం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని, దేశ వ్యాప్తంగాకుల గణన చేపడితే రాహుల్ గాంధీ కులం ఏమిటో ఆయనే చెపుతారని ఇప్పుడు రాహుల్ గాంధీ కులం ఏమిటి అన్నది సమస్య కాదని ఉన్న సమస్యల్లా కులగణన చేపట్టడమే అని ఆయన అన్నారు. కుల గణన చేపడితే తమ పార్టీ మద్దతు ఇస్తుందని రాజ నాద్ సింగ్ యూపీఏ ప్రభుత్వ అధికారులంలో ఉన్నప్పుడు ప్రకటించారని ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా ఇప్పుడు ఎందుకు కులగణన చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కుల గణన చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కుల గణన చేయిస్తామని ఆయన ఉద్ఘాటించారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావుల రమేష్, చిలక రాజు శ్రీను జక్కుల రవణ తదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

## రాబోయే కాలంలో రైతులు అత్యధిక దిగుబడులు సాధించబోతున్నారు



**- భారత శాస్త్ర సాంకేతిక నిపుణులు అంటున్నారు**

మార్చి1:(నిజం చెపుతాం న్యూస్) వైరా ప్రతినిధిభారతదేశ వ్యవసాయ రంగంలో అతి త్వరలో పెను మార్పులు జరగబోతున్నాయి వ్యవసాయంలో నష్టాల నుండి రైతులను లాభాల వైపు అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎన్నోమార్పులు రాబోతున్నాయి వ్యవసాయం చేసుకుంటున్న భారత దేశ రైతులకు ఏఐ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)వరం కాబోతున్నదిరా[?]నను ఏఐ రైతు భూమిని,ఆ భూమిలోని మట్టి తేమ శాతాన్ని,ఆ భూమిలో నీటిని అన్నిటినీ అంచనా వేసి ఆ రైతుకు ఫలానా పంట వెయ్యమని చెప్పితానే ఆ భూమిలో ఆ పంటను నాటు వేసి అక్కడక్కడ సెన్సార్లు పెట్టి కరెంట్ మోటారుకుసిగ్నల్స్ పంపి ఆ మోటారును ఆటోమేటిక్ గా ఆన్ చేసి ఆ పంటకు ఆ టైంలో ఎన్ని నీళ్ళు పెట్టాల్నో సరిగ్గా అంతే నీళ్ళు పెడుతుందిసెన్సార్లు పంటను మానిటర్ చేస్తూ ఏ ఏ ఎరువులు ఎంత మోతాదులో వెయ్యాలో చెపుతుంది,ఏదైనా రోగం,పురుగు ఆ పంట మీద దాడి చేస్తే రైతుకు వెంటనే మెసేజ్ ఇస్తుంది ఫలానా మందు స్ప్రే చెయ్యి అనిఈ విధంగా పంటను నాటిన నుంచి కోత వరకు ఏఐ మానిటర్ చేస్తూ రైతుకు మంచి దిగుబడులు సాధించి పెడుతుందిఅట్లనే కూలీల ఇబ్బంది లేకుండా పంట వెయ్యడం నుంచి కోత వరకు మొత్తం ఏ ఐ సహాయంతో నడిచే మిషన్లు వస్తాయని ఇప్పుడు వ్యవసాయం దండగా అని ఫీల్ అవుతున్న వాళ్లకు రైతులకు ముందుముందు పండగా అవుతుంది అని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు.

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ చిన్న యేసు



తల్లాడ మార్చ్ 1(నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత ప్రాథమిక పాఠశాల హైస్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై హక్కులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు పాల్గొనడం జరిగినది అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆన్లైన్లో మోసాలు సైబర్ నేరాలు ఫోక్ షో చట్టం బాల్య వివాహ చట్టం విద్యాహక్కు చట్టం వృక్షభన చట్టం తదితర చట్టాల గురించి చెప్పటం జరిగినది ఈ యొక్క అవగాహన సదస్సుకు హెచ్ఎం నరసింహారావు బి వెంకట రామారావు వి గురవయ్య ఎస్.కె సఫియా తదితరులు పాల్గొనడం జరిగినది అదేవిధంగా 2013 సుప్రీంకోర్టు ఆదేశాల మేడ ప్రతి గవర్నమెంట్ ఆఫీసులలో ఆడపిల్లలు పనిచేసే ప్రదేశాలలో ఇంటర్నల్ కమిటీ వేయాలని అడగక వెంటనే స్పందించి కమిటీ వేస్తామని చెప్పినటువంటి ఉపాధ్యాయ బృందానికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్



ల్లాడ మార్చి ఒకటి (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి జిల్లా పరిషత్తు ఉన్నంత ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఏర్పాటు చేయుటకు ప్రధానోపాధ్యాయులను అడగగా వెంటనే స్పందించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయుటకు సోమవారం ఉదయం 11 గంటలకు అవకాశం ఇచ్చినటువంటి మిట్టపల్లి హై స్కూల్ ఉపాధ్యాయులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా ఇంటర్నల్ కమిటీ ఫామ్ చేయమని అడగ వెంటనే స్పందించి కమిటీ ఫామ్ చేస్తామన్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేస్తూ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 01 (నిజం చెపుతాం)బందోబస్తు విధుల్లో 1000 మంది పోలీసు సిబ్బంది.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అధికారిక పర్యటనకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుండి బందోబస్తుకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కేంద్రంలోని నాగవరం ఇందూ గార్డెన్ పంక్షన్ హాలులో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసు అధికారులు పటిష్టమైన బందోబస్తు గురించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీఎం వెంకటేశ్వర స్వామి దేవాలయం,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల,ప్రభుత్వ హాస్పిటల్, కోర్టు కాంప్లెక్స్, ఐటి టవర్స్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు కళాశాల,పెద్దమందడి రోడ్డు వివిధ శంకుస్థాపనలు, మరియు బహిరంగసభ సందర్భంగా ఎక్కడ ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగిన, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఆయన పోలీసు అధికారులను హెచ్చరించారు.మొత్తం బందోబస్తును 07 సెక్టార్లుగా విభజించడం జరిగిందని వివరించారు. ఎస్పీలు -04,అడిషనల్ ఎస్పీలు-04, డిఎస్పీలు-08,సిఐలు - 21,ఎస్సైలు - 68ఏఎస్సైలు,హెడ్ కానిస్టేబుల్స్ - 140 కానిస్టేబుళ్లు-420, మహిళ కానిస్టేబుల్స్/ మహిళ హెూంగార్డు- 250 స్పెషల్ పార్టీస్/రోప్ పార్టీస్/బీడీ టీమ్స్/డాగ్





స్క్వాడ్/ సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీలు పోలీసు సిబ్బంది మొత్తం 1000 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు.రేపు ఉదయం 8:00 గంటలకు పోలీసుఅధికారులు, సిబ్బంది నీట్ యూనిఫామ్ లో కేటాయించబడిన డ్యూటీలో హాజరుగా ఉండాలని సూచించారు.వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్న నందున అందరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. అధికారులందరికీ కమ్యూనికేషన్ సెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది ఎంతో క్రమశిక్షణతో డ్యూటీ చెయ్యాలని వారి డ్యూటీ ఉన్న ప్రదేశం చుట్టుపక్కల గమనిస్తూ అలర్ట్ గా ఉండాలని తెలిపినారు. ట్రాఫిక్ అండ్ పార్కింగ్ డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి డ్యూటీలు చేయాలని ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా వెంటనే వాహనాలను ఒక క్రమపద్ధతిలో పెట్టించాలని రోడ్ పైన వాహనాలు నిలపకుండా చూడాలని సూచించారు.సీఎం వెళ్లే మార్గంలో ఎలాంటి వాహనాలు నిలుపకుండా డ్యూటీలో ఉన్న అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి చూసుకోవాలి.వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో సమన్వయంతో కలిసి విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారువిఐపీలు ప్రజాప్రతినిధులు, కార్యకర్తల పార్కింగ్ ప్రదేశాలుబహిరంగ సభకు వచ్చే విఐపిలకు ప్రజాప్రతినిధులకు పబ్లిక్ పబ్లిక్ ఆర్టీసీ బస్సు డిపో మరియు ఓల్డ్ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడమైనదిఈ సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ , ఉమామహేశ్వరరావు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణ,కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్ వివిధ జిల్లాల డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 1(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు 73 చీఫ్ సూపరిడెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 రూట్ ఆఫీసర్స్, 73 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,26 సెంటర్ కస్టోడియన్స్, 73 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా,పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారుపరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు మరుగుదొడ్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని,ఇందుకు మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో ఆశాలను, ఎ ఎన్ లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన




చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశం లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాపర్తి వెంకటమ్మ దశదినకర్మలకు హాజరైన జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 1 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చాకలి ఐలమ్మ నగర్ కీ చెందిన టీ న్యూస్ రిపోర్టర్ రాపర్తి శ్రీహరి మాతృమూర్తి రాపర్తి వెంకటమ్మ ఈనెల 19వ తారీకున అనారోగ్యంతో మృతి చెందినారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక సంఘ జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు దశదిన కర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పిన జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో అక్కినపల్లి సత్యనారాయణ వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి రజక సంఘ



సోదరులు మరియు నరసింహారావు వెంకన్న కనకయ్య మరియు రజక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్లో ఇద్దరు మావోలు మృతి

**– ఆయుధాలు ఇతర సామాగ్రి స్వాధీనం**

చర్ల మార్చి1 (నిజం చెపుతా) చత్తీస్గడ్ రాష్ట్రంలోని సుప్మా జిల్లా కిష్టారం అడవుల్లో శనివారం జరిగిన ఎన్కౌంటర్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు ఇస్తారు పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టులు చంచరిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు డి ఆర్జీ. సిఆర్పిఎఫ్ జవాన్లు సుమారు 500 మందితో కూంబింగ్ చేపట్టారు అది గమనించిన మావోయిస్టులు ఒక్కసారిగా భద్రతాబలగాలపై కాల్పులకు దిగారు. ఇరు వైపులు కాల్పులు జరగడంతో మావోయిస్టులు అక్కడనుండి తప్పించుకున్నారు. అడవుల్లో జరిగిన వేరువేరు కాల్పుల్లో అనంతరం భద్రతాబలగాలు అడవిని జల్లెడ పట్టారు. భద్రతా బలగాలకు ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆయుధాలు ఇతర సామాగ్రి లభ్యమయ్యాయి. మృతదేహాల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నారు మృతదేహాలను అటవీ ప్రాంతాన్నించి తరలించారు. మృతి చెందిన మావోయిస్టుల పేర్లను పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు 2025 సంవత్సరంలో ఇప్పటివరకు చత్తీష్ గడ్ రాష్ట్రంలో జరిగిన కాల్పుల్లో 83 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసు వర్గాలు తెలిపారు

# సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో.. నిత్యవసర సరుకులు పంపిణీ

చర్ల మార్చి 1( నిజం న్యూస్) బీజాపూర్ జిల్లా పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో కోరగుట్ట క్యాంపులో సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి 151 బెటాలియన్ కమాండెంట్ శ్రీ రాజీవ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కోరగుట్ట చుట్టుపక్కల ఉన్న కంచల, బట్టిగూడెం, దామవరం, జిడ్‌పల్లి, గాధిగూడ, మినగట్ట తదితర గ్రామాల ప్రజలు క్యాంపుకు హాజరయ్యారు. సిఆర్పిఎఫ్ ఛత్తీస్‌గఢ్ సెక్టార్ ఐజి శ్రీ రాకేష్ అగర్వాల్, డిఐజి శ్రీ ఎన్‌కె సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఛత్తీస్‌గఢ్ సెక్టార్, శ్రీ రాజీవ్ కుమార్, కమాండెంట్-151, శ్రీ రంజన్ ప్రకాష్, డిప్యూటీ కమాండెంట్, శ్రీ లీల్ మోహన్ కుమార్ అసిస్టెంట్ కమాండెంట్ మరియు డా. నీరజ్ పాండే, వైద్య అధికారి తో పాటు పలువురు సీనియర్ అధికారులు ఆయనకు హృదయపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి వారు మాట్లాడుతూసెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఛత్తీస్‌గఢ్ సెక్టార్ ఐజి శ్రీ రాకేష్ అగర్వాల్ ఈ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించడానికి మరియు నక్సలిజాన్ని నిర్మూలించడానికి సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కృతనిశ్చయంతో ఉందని అన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలని, ఏ సమస్య వచ్చినా సమీపంలోని శిబిరాన్ని సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. శిబిరం ద్వారా వారి సమస్యలన్నీ






పరిష్కరిస్తామన్నారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద, గ్రామస్తులకు సైకిళ్లు, దుప్పట్లు, చీరలు, ధోతి, వ్యవసాయ పరికరాలు, దీపాలు మొదలైన నిత్యవసర వస్తువులను అందజేసారు., స్థానిక గ్రామాల నుండి వచ్చే యువతకు క్రీడా సామగ్రిని కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున వచ్చిన చిన్న పిల్లలకు స్కూల్ డ్రెస్ బ్యాగులు, నోట్ బుక్కులు, పుస్తకాలు, స్టేషనరీ తదితర సామగ్రిని అందించారు. మరియు సిఆర్పిఎఫ్ పరిమితిని విధించడం వల్ల జరుగుతున్న అభివృద్ధి మరియు మార్పులను




ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ముందు వివరించారు గ్రామస్తుల తరపున రహదారిని నిర్మించి బస్సులు నడిపినందుకు భద్రతా బలగాలకు మరియు పరిపాలనకు ఇన్‌స్పెక్టర్ జనరల్ ముందు కృతజ్ఞతలు తెలిపారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద, కార్యక్రమం ముగింపులో గ్రామస్తులకు విందు కూడా ఏర్పాటు చేశారు, కమాండెంట్ 151 బెటాలియన్ శ్రీ రాజీవ్ కుమార్, వచ్చిన గ్రామస్తులందరికీ మరియు ప్రజా సమస్యల పట్ల 151 బెటాలియన్ యొక్క సంకల్పాన్ని పునరుద్ఘాటించారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**- దాచారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో.**

నేరేడుచర్ల మార్చి ,1 ( నిజం చెపుతాం న్యూస్): మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దాచారం గ్రామం లో పాఠశాల స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.వీనా రాణి మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థుల్లో సమయపాలన పని నైపుణ్యం వంటి సుగుణాలను పెంపొందించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బుర్రి పుల్లయ్య యాదవ్ , యడవెల్లిసత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డి. ఈ .ఓ .గా .గంధం దీక్షిత ప్రధానోపాధ్యాయురాలుగా రమ్య శ్రీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు



నేరేడుచర్ల మార్చి, 1 ( నిజం చెపుతాం న్యూస్): ఈనెల ఐదు నుండి జ ర గ న ు న్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి. కట్టుదిట్టమైన భద్రతతో ప్రశ్న పత్రాలు చే రా య ు ని , వా టి ని స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని సిఎస్ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ డాక్టర్ ఒగ్గు సతీష్,డి వో శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, కానిస్టేబుల్ గుంజ వెంటేశ్వర్లు పాల్గొన్నారు.

# అనారోగ్యంతోమలిగిరెడ్డి పద్మమ్మ అకాల మరణం

**- భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన.**
**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి.**



నేరేడుచర్ల మార్చి, 1: నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి రామాపురం లో మలిగిరెడ్డి పద్మమ్మ 75 సంవత్సరాలు వారు ఈ రోజు అనారోగ్యంతో .అకాల మరణం చెందటంతో వారి నివాసంలో పద్మమ్మ భౌ తి క కా య ా ని కి పూలమాలలు వేసి ని వా ళ ు ల ర్పి ం చి అనంతరం వారి కుటుంబ సభ్యులు కుమారుడు మలిగిరెడ్డి సైదిరెడ్డి ని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి. ఈ కార్యక్రమంలో రామాపురం మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులు , మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, సహకార సంఘం డైరెక్టర్ దేవలపల్లి శంకరాచారి, కాంగ్రెస్ పార్టీఎస్టి సెల్ అధ్యక్షులు రామావత్ పాండు నాయక్, రామాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు పిల్లల మర్రి హరిబాబు మెండే జాను, మలిగిరెడ్డి రామచంద్రారెడ్డి, మామిడి జానకి రాములు, మండల ఎస్సీ సెల్ నాయకులు సిద్ధపంగు రామకృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



హుజూర్ నగర్ మార్చి ఒకటి నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయానికి నల్గొండ జిల్లా సహాయ కమిషనర్ శ్రీ భాస్కర్ శర్మ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బాబోయ్ ...గురుకుల విద్యార్థులు కేసీఆర్ పాటకు డ్యాన్స్ ?

హైదరాబాద్ ప్రతినిధి మార్చి 1 నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల బాలుర కళాశాలలో జరిగిన ఫేర్వెల్ పార్టీ కార్యక్రమంలో కేసీఆర్ పాటకు స్టెప్పులేసిన విద్యార్థులు దీనితో ఈ వీడియో పాట దారాళంగా వాట్సాప్ మాధ్యమాలతో పాటు, జిల్లా విద్యాధికారులకు చేరినట్లు సమాచారం. గురుకుల విద్యార్థులకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డైట్ చార్జీలు పెంచి ఉన్నతంగా భోజన వసతులు ,విద్యాభ్యాసాన్ని బోధిస్తున్న తరుణంలో కొంతమంది సిబ్బంది కావాలని కేసీఆర్ పాటకు డ్యాన్స్ పెట్టారని ఆరోపణలు జరుగుతున్నాయి. గురుకుల పాఠశాల అంటే పేద విద్యార్థులు ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా, ఉచిత విద్య వసతులను ఏర్పాటు చేస్తున్నారు. అయినప్పటికీ జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా గురుకులం ఉన్నత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మేధావులు ,స్థానిక ప్రజలు కోరుతున్నారు

# జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎరువులు షాపులని పరిశీలించడం జరిగింది





హుజూర్ నగర్ మార్చి 1 నిజం చెపుతాం న్యూస్ జిల్లా వ్యవసాయ ఆధికారి హుజూర్ నగర్ మండలంలోని ఎరువుల దుకానాలను స్థానిక డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారి లతో కలసి తనఖ చేయటం జరిగింది. తనిఖీలలో బాగంగా ప్రై వేటు దుకాణాలు, సొసైటీ లను తనిఖ చేసి యూరియా నిల్వలను పరిశీలించటం జరిగింది. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని తెలుయ చేస్తూ, ఈ యాసంగి సీజన్ లో రైతులు ముందస్తుగా నాట్లు వేయటం వలన మరియు చలి కారణంగా పొలాలు సరిగా ఎదుగుదల లేక రైతులు మోతాదుకు మించి 1 నుండి 2 బస్తాలు అదనంగా వాడటం జరిగింది అని తెలియ చేయటం జరిగింది దానికి అనుగుణంగానే యురియా స్టాకులు తెప్పించి రైతులను అందబాటులో ఉంచడం జరిగింది. ఇంకా వారం రోజులు పాటు రైతులకు అవసరమయ్యే యూరియా. రైతులకు అందుబాటులో ఉంచటం జరిగిందని తెలియ చేసారుజిల్లాలో మొత్తం. 3682 ఎం టి ఎస్ అందుబాటు లో ఉంచటం జరిగింది. అలాగే ఆఖరి దఫా యూరియా తో పాటు పొటాష్ కూడా కలిపి వెయడం వలన గింజ నాణ్యత పెరిగి మంచి దిగుబడులు వస్తాయి అని సూచనలు ఇవ్వడం జరిగింది

# రానున్న బడ్జెట్లో బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలి

హుజూర్ నగర్ మార్చి 1 నిజం చెపుతాం న్యూస్ బీసీ హక్కులసాధన సమితిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండత్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో బీసీ కార్పొరేషన్లకు బడ్జెట్ కేటాయించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు చేశారు శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్లో పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లకు విధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారని రాష్ట్రంలో ఉత్పత్తి కులాలైన బీసీల వారి వెనుకబాటు తనం అంతం కావాలంటే వారికి ప్రభుత్వం ఆర్థికంగా రాజకీయంగా ప్రభుత్వాలు అండగా నిలవాలని, అందుకు ఏకైక మార్గం దేశ వ్యాపితంగా కుల గణన చేపట్టి ఆయా జనాభా నిష్పత్తుల ప్రకారం వారికి చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించడంతోపాటు విద్య వైద్య ఉపాధి రంగాల్లో మరియు బడ్జెట్లో జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కులం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని, దేశ వ్యాప్తంగాకుల గణన చేపడితే రాహుల్ గాంధీ కులం ఏమిటో ఆయనే చెపుతారని ఇప్పుడు రాహుల్ గాంధీ కులం ఏమిటి అన్నది సమస్య కాదని ఉన్న సమస్యల్లా కులగణన చేపట్టడమే అని ఆయన అన్నారు. కుల గణన చేపడితే తమ పార్టీ మద్దతు ఇస్తుందని రాజ నాద్ సింగ్ యూపీఏ ప్రభుత్వ అధికారులంలో ఉన్నప్పుడు ప్రకటించారని ఇప్పుడు మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా ఇప్పుడు ఎందుకు కులగణన చేపట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కుల గణన చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కుల గణన చేయిస్తామని ఆయన ఉద్ఘాటించారు ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి నాయకులు యల్లావుల రమేష్, చిలక రాజు శ్రీను జక్కుల రవణ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మెటీరియల్ పంపిణీ



నేరేడుచర్ల మార్చి, 1( నిజం చెపుతాం న్యూస్)బీ లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ దిర్సంచర్లపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు పాస్ట్ పి డి జి కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు సతీమణి మంగతాయారు సహకారంతో పదవ తరగతి చదువుతున్న 16 మంది విద్యార్థులకు సుమారు మూడువేల రూపాయలతో పరీక్ష లకు సంబంధించిన సామాగ్రిని క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి నేరేడుచర్ల జిహెచ్ఎం బట్టు మధు క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు ప్రధానోపాధ్యాయులు అయినా పి సత్యనారాయణ రెడ్డి బి మధు జిలకర రామస్వామి మాట్లాడుతూ కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేసి పేద పిల్లల ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించిన మంచి హృదయం గల అధ్యాపకుడు రామానుజాచార్యులు వీరి స్మారకర్థం వారి సతీమణి మంగతాయారు గారు మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో మరియు మన మండలానికి సంబంధించి దిరిషం చర్ల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించినందుకు వారికి క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు మరియు ప్రాథమిక పాఠశాలఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రెడ్డిక్లబ్ సభ్యులు రిటైర్డ్ జిహెచ్ఎం చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కర్రీ సూర్యనారాయణ రెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు వి శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం జే శ్రీనివాస్ ఏ అశోక్, విజయకుమార్ సైదా బి నూర్జహాన్ రాములు నెల్సన్ ఇందిరా సబియ పాల్గొన్నారు

# మాదిగ అమరవీరులకు నివాళు లర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య



నేరేడుచర్ల మార్చి 1( నిజం చెపుతాం న్యూస్): ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నేరేడుచర్ల మండల కేంద్రంలోని శివాజీ నగర్ నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించే కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ పాల్గొని ప్రసంగించడం జరిగింది ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మునిసిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ , మాజీ కౌన్సిలర్ నాగయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ యశోద రాములు ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ గారు ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎడవెల్లి చంద్రయ్య ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మాదిగ టౌన్ ఉపాధ్యక్షులు ఇంజమూరు వెంకన్న , టౌన్ కార్యదర్శి శంకర్ , ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు ఇంజమూర్ రాజేష్ , ఎమ్మార్పీఎస్ టౌను అధికార ప్రతినిధి అమరారపు కార్తీక్ ,అమరారపు వెంకన్న ,టౌన్ మాజీ అధ్యక్షులు నందిపాటి శ్రీను మాది గారు ఎమ్మార్పీఎస్ టౌన్ నాయకులు కొమ్ము బిక్షం ,నూక పొంగు నరేష్ ,రణపంగా నరసయ్య , ఇంజమూరి సైదులు,బాపట్ల రాములు , ఇంజమూరి సైదులు టౌన్ నాయకులు సైదులు మాది సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు యండమూరి శ్రీరాములు , ఇంజమూరి దుర్గాయ్య , గ్రామ పెద్ద మాదిగ యంజమూరు శ్రీనివాస్ సురేష్ మహిళా నాయకురాలు నందమూరి వెంకటప్ప , అమరారపు రామ నర్సమ్మ , ప్రమీల , తదితరులు పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళులర్పించడం జరిగినది.

# కామ్రేడ్ పారేపల్లి మోహన్ రావు కి ఘనంగా విప్లవ జోహార్లు

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పారేపల్లి శేఖర్రావు.**

నేరేడుచర్ల మార్చి ,1( నిజం చెపుతాం న్యూస్):సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ పారేపల్లి మోహన్ రావు ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు ఈరోజు నేరేడుచర్ల సిపిఎం టౌన్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన 5 వవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా శేఖర్ రావు మాట్లాడుతూ మోహన్ రావు చదువుకునే రోజుల నుండి ఎస్ఎఫ్ఐ ఉద్యమా లోపాల్గొన్నార నీ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శిగా హుజూర్నగర్ ప్రాంతంలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించాడని అన్నారు సిపిఎం పార్టీ సభ్యుడుగా టౌన్ కమిటీ సభ్యుడుగా 30 సంవత్సరాలు నీతిగా నిజాయితీగా నేరడిచర్ల గ్రామంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడని ప్రజాశక్తి నవతెలంగాణ పత్రిక విలేకరిగా సుదీర్ఘకాలం పని చేసిసమాజంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పత్రిక ద్వారా సమాజానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజా సమస్యలను పరిష్కారంలో కృషి చేశాడని అన్నారు నేరేడుచర్ల గ్రామపంచాయతీలో 3 పర్యాయవాలు వార్డు నెంబర్ గా సిపిఎం పార్టీ నుండి గెలిచి గ్రామపంచాయతీలో పేదల పక్షాన వారి సమస్యల పరిష్కారం కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేశాడని అన్నారు ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేసిన తన తోటి సహచరులను ప్రోత్సహించి సిపిఎం పార్టీ సభ్యులుగా కార్యకర్తలుగా నాయకులుగా ఎదుగుటకు వెన్నుతట్టి ప్రోత్సహించాడు అని అన్నారు ఆయన తను జీవించి ఉన్నంతవరకు కమ్యూనిస్టు ఉద్యమంలో ఉంటూ నమ్మిన సిద్ధాంతం కొరకు పని చేశాడని ఎన్ని కష్టాలు వచ్చినా సిపిఎం పార్టీ జెండాను వీడకుండా నిలిచిన కార్యకర్త అన్నారు ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త పనిచేసిన నాడే ఆయనకు నిజమైన విప్లవ జోహార్లు అర్పించిన వారము అవుతామని అన్నారు ఈ కార్యక్రమానికి సిపిఎం టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ టిఆర్ఎస్ మండల కార్యదర్శి చిత్తలూరు సైదులు సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఎస్ కే ఆఫీస్ మొగిలిచర్ల రుద్రమ్మ స టు శ్రీను గుర్రం ఏసు కొండ వెంకటయ్య తాడోజు శ్రీను గుడు గుంట్ల సాలయ్య కొండ చిన వెంకులు , బుర్రి గోర్ల వెంకటయ్య కొమర రాజు గణేష్ వెంకటయ్యతదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ క్రాఅప్" ప్రారంభం



**-ఏవో వసంతరావు**

నిర్మల్ డివిజన్ ప్రతినిధి 1,(నిజం చెపుతాం)లక్ష్మణ్ చందా మండలంలో డిజిటల్ క్రాఅప్ బుకింగ్ లో భాగంగా కనకాపూర్ క్లస్టర్ లో కనకాపూర్ మరియు నర్సాపూర్ డబ్ల్యు గ్రామాలను ఎంపిక చేయబడినట్లు ఏవో వసంతరావు తెలిపారు. ఇదివరకు నర్సాపూర్ డబ్ల్యు గ్రామం పూర్తి గా డిజిటల్ క్రాఅప్ బుకింగ్ చేయడం జరిగింది. శనివారం రోజున కనకాపూర్ గ్రామం లో పంటల నమోదు చేయడం ప్రారంభించడమైనది. ఈ ప్రక్రియ లో గ్రామం లోని ప్రతి సర్వే నెంబర్ కి 25 మీటర్ ల దగ్గర వరకు వెళ్లి పంట యొక్క ఫోటో ఆప్ లో అప్లోడ్ చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో వసంతరావు, ఏఈఓ శరణ్య మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మెరిసిన క్రీడా కుసుమం

**- రాష్ట్ర స్థాయి లో మెరిసిన సుంకిడి గ్రామ విద్యార్థిని రక్షిత.**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి (నిజం చెబుతా ) మార్చి 01 : తలమడుగు మండలం సుంకిడి గ్రామానికి చెందిన రక్షిత ప్రస్తుతం జడ్పీ హెచ్ స్ సుంకిడి పాఠశాల లో తొమ్మిదవ తరగతి చదువుతుంది ఒక పక్కా చదువుతూనేమరో పక్కా తనకు ఇష్టమైన కబడ్డీ ఆటలో అరి తెరుతుంది ఇటీవల వికారాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అందరి చేత శబాష్ అనిపించుకుంది మంచి ఆట తీరు కనబర్చిన రక్షిత ప్రశంస పత్రం అందుకుంది మరింత మంచి మెరుగైన ఆట తీరు పోటీలలో కనబర్చి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు ఈ సందర్బంగా సుంకిడి జడ్పీహెచ్ స్ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస స్వామి మరియు ఉపాధ్యాయులు గజానాన్ రామ్ రెడ్డి సుకుమార్ సుజాత నాందేవ్ సంజీవ్ మరియు గ్రామస్తులు రక్షిత ను అభినందించారు

# మాదిగ అమరవీరులకు మరణం లేదు

**- జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటారు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్బంగా ఎం ఆర్ పి యస్ నాయకులు**



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి ( నిజం చెబుతాం ) మార్చి 01 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ పోరులోఅసువులు బాసిన అమరులను స్మరిస్తూ తలమడుగు మండలం లోని ఎం ఆర్ పి యస్ నాయకులు ప్రెస్ నోట్ రిలీస్ చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మాదిగ జాతి భవిష్యత్తుపై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని మాదిగ వీరుల మరణం లేదు జగతి ఉన్నత కాలం సజీవంగా జీవించి ఉంటారని అమరుల ఆశయ సాధన కోసం మందా కృష్ణ మాదిగ సారథ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సమసిద్ధమై ఉండాలని లక్ష డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగల సిద్ధమై ఉండాలని మాదిగల విజయం అమరులకు అంకితం అని మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి యస్ నాయకులు సుద్దాల శివ కుమార్ నిత్యడి నగేష్ ప్రేమేందర్ అరవింద్ శివకృష్ణ సతీష్ శివ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా పార్డి బి రాజరాజేశ్వర ఆలయంలో అంబల్ల సంబరాలు



నిర్మల్ జిల్లా, బ్యూరో న్యూస్, మార్చి 1(నిజం చెపుతాం ).కుబీర్ మండలంలోని పార్డి బి శ్రీ రాజరాజేశ్వర ఆలయం నందు ప్రతి సంవత్సరం శివరాత్రి పండుగ పురస్కరించుకొని ఐదు రోజుల పాటు, అభిషేక అర్చనలు, శివపార్వతుల కళ్యాణము, అంబల్ల సంబరాలు, కుస్తీ పోటీలు జరగడం ఆనవాయితీగా వస్తుంది. అదే విధంగా నాలుగవ రోజు సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు అంబల్లను ఎత్తుకొని పెద్ద ఎత్తున ప్రజలు రావడం జరిగింది. కోరిన కోరికలను నెరవేర్చే శ్రీ రాజరాజేశ్వరుని దర్శించుకుని, స్మరించుకున్నట్లయితే భక్తుల మొక్కులు కొంగుబంగారం అవుతాయని నమ్మకం. నాలుగవ రోజు జరిగిన అంబల్ల కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ రోజటి కార్యక్రమంలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, మాజీ ఎంపీపి బోయిడి విట్టల్, మాజీ జెడ్పిటిసి వాల్కేర్ మోహన్ గ్రామ పెద్దలు తూము రాజేశ్వర్, చిమ్మన్ పోశెట్టి, మల్లు, శేరి సురేష్,మేర నరేందర్ కుబీర్,పలువురు ప్రజాప్రతినిధులు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నియో ప్రగతి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలోఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి మర్చి 01(నిజం చెపుతాం నారాయణ ఖేడ్ పట్టణములోని నియోప్రగతి ఉన్నత పాఠశాల లో శు క్రవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రాథోడ్ విశ్వనాథ్ మరి యు పాఠశాల కరస్పాండెంట్ కమ్మరి వెంకటరత్నం మరియు పాఠశాల ప్రిన్సిపల్ కమ్మరి ప్రకాష్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు మానవుని యొక్క ప్రత్యుత్పత్తి మరియు డైనోసార్ మొదలగు వాటి గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమం పోషకులకు. అతిథులకు ఆకట్టు కుంది.

# స్కంద టీ కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్మార్చ్ 1, (నిజం చెబుతాం)ఉప్పల్ ఆసియన్ థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన స్కంద టీ కేఫ్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురాలి

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1 ( నిజం చెబుతాం )ద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం డాక్టర్ ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అనుపురం వద్ద గౌతమ్ మోడల్ స్కూల్ లో జరిగిన సైన్స్ ఫేర్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు లను ఆయన సందర్శించారు. ఇలాంటి సైన్స్ ఫేర్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మాజీ టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేషు కుమారీ,స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ బొమ్మల బస్తిలో విస్తృతంగా పర్యటించిన బన్నాల





**- మాట ఇచ్చా నూతన నల్ల పోచమ్మ ఆలయాన్ని నిర్మించి మాట నిలబెట్టుకుంటా,బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1 ( నిజం చెబుతాం )చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ బొమ్మల బస్తీలో విస్తృతంగా పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పర్యటనలో భాగంగా బస్తివాసులు బస్తీలోనీ శివరాజ్ లైన్ సిసి రోడ్డు వేయాల్సిందిగా కోరడం జరిగింది, బస్తీలోనీ అమ్మవారి ఆలయాన్ని కూడా పునర్నిర్మానం చేయాల్సిందిగా కోరిన వెంటనే ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ వెంటనే నూతన సీసీ రోడ్డుకు సీవరేజ్ పైప్ లైన్ కొరకు నూతన ప్రతిపాదనలు పంపించి కార్పొరేటర్ ఎమ్మెల్యే ద్వారా సాంక్షన్ చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం ఎలక్షన్ లలో ఇచ్చిన మాట ప్రకారంగా కొత్త నల్ల పోచమ్మ గుడికి కావలసిన మెటీరియల్ అంతా పంపుతానని వీలైనంత తొందరలో కొత్త ఆలయాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ సహకారంతో నిర్మించుకుందామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో జగన్ నరేష్,జంగయ్య,కృష్ణ,రవి,నత్యమ్మ ,నరసమ్మ,కలమ్మ,ఎల్లమ్మ, ఇజ్జమ్మ, చంద్రకళ, పల్లవి, బస్తివాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షులుగా "డాక్టర్.కే అశోక్ కుమార్

**- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 1( నిజం చెబుతాం)వైద్యో నారాయణ హరి" అని పెద్దలు చెప్పినట్లు ఎంతోమంది పేద,మధ్య తరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ.. ప్రజల అశేష ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ జనరల్ కేర్,క్రిటికల్ కేర్ వైద్యులు,అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె అశోక్ కుమార్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎస్వీఎం హోటల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమం కిమ్స్,సన్ షైన్ హాస్పిటల్ సహకారంతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్ శ్రీధర్ కస్తూరి, డాక్టర్ విజయ్ కుమార్ రెడ్డి,ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకానాథ రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి అశోక్,రాష్ట్ర కోశాధికారి డాక్టర్ టి దయాల్ సింగ్, ఐఎంఏ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి శ్రీనివాస్ పాల్గొని ఉప్పల్ బ్రాంచ్ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడిగా డాక్టర్ కే అశోక్ కుమార్,సెక్రటరీగా డాక్టర్ వి శ్రీనివాస్,ట్రెజరర్ డాక్టర్ బి సౌజన్య రెడ్డి,ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్ సి రెడ్డి,డాక్టర్ ఎం వి ప్రసాద్,జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రమేష్,డాక్టర్ వి కార్తీక్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా డాక్టర్ బి వెంకట్రావు,డాక్టర్ కే వెంకట్ నాగేందర్ రెడ్డి, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ పి అశోక్ కుమార్,డాక్టర్ జె మణి రెడ్డి, డాక్టర్ బి వెంకటేశ్వర్లు, మహిళా రిప్రెసెంటివ్స్ గా డాక్టర్ మాధవి,డాక్టర్ డి ఆశాకుమారి, డాక్టర్ వైశాలి,డాక్టర్ నస్రీన్ ఫాతిమా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ అధ్యక్షుడు డాక్టర్ కే అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల చేత దేవతలుగా పోల్చబడుతూ అపార గౌరవాన్ని అందుకుంటున్న డాక్టర్లు నేడు తమ వృత్తిలో అనేక సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ఒకవైపు ప్రజల ప్రాణాలను రక్షిస్తూ.. మరోవైపు అనేక సమస్యలతో వైద్యులు చితికి పోతున్నారని,అలాంటి వారికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అండగా ఉంటుందని,వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తూ, మరోవైపు యువ వైద్యులకు ఉత్తమమైన నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ,చిన్న,పెద్ద తేడా లేకుండా వైద్యులందరి సమస్యలను సమిష్టిగా పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథంలో నడిపించేందుకు,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉప్పల్ శాఖ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని,"మానవసేవే మాధవ సేవ"గా ప్రతి ఒక్కరూ సేవా భావంతో పనిచేయాలని డాక్టర్ కే అశోక్ కుమార్ అన్నారు.

# సోమ నంద రావు సేవలు మరవలేనివి



**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1( నిజం చెబుతాం )అడబాల సోమ నంద రావు సేవలు మరవలేనివి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో లో అడబాల సోమ నంద రావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఫర్ ఉమెన్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమనంద రావు కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కి చేసిన సేవలు మరువలేనవి అని ఆయన అన్నారు.ఆయన బాటలో వారి కుటుంబ సభ్యులు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.వారి కుమారులును అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని మహిపాల్ రెడ్డి కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు రత్న కుమారీ ప్రతినిధులు దత్తు, కృష్ణ రెడ్డి సుకెందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బహుమతి గెలుచుకున్న గజ్జల స్నేహకు అభినందనలు తెలియజేసిన కాలేజీ సిబ్బంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 1( నిజం చెబుతాం )జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో బహుమతి గెలుచుకున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గజ్జల స్నేహకు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, సైన్స్ దినోత్సవ వేడుకల సమన్వయకర్త డా.వి.శ్రీనివాసరావు, సాహిత్య సాంస్కృతిక విభాగం సమన్వయకర్త జె.విశ్వనాథ్ కుమార్, డా.ఆర్ చంద్రసాగర్ మరియు ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# కరాటే క్రీడాకారులకు బెల్ట్ ల పంపిణీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 1 ( నిజం చెబుతాం )మీర్ పేట హెచ్ బి కాలనీ డివిజన్ వార్డ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బెల్ట్ లు అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .భవాని షాటకన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అండ్ గ్రాండ్ మాస్టర్ పురస్కార్ బ్లాక్ బెల్ట్ నీ ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం అని చిన్నతనంలోనే కరాటే మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. అనంతరం హర్ష వర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కొత్త రామారావు టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి ,కత్తుల రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేస్తా

**- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చ్ 1( నిజం చెబుతాం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జర్నలిస్టుల కోసం త్వరలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తానని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. శనివారం నేరేడ్మెట్ లోని రాచకొండ సీపీ కార్యాలయంలో ఆయనను తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐజేయు) కార్యదర్శి దొంతుల వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం పోలీస్ కమిషనర్ సుధీర్ బాబును కలిసి రాష్ట్ర, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా టి యు డబ్ల్యూ జే డైరీ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిపికి జిల్లా యూనియన్ కార్యదర్శి వెంకట్రాంరెడ్డి జర్నలిస్టుల సమస్యలను ఆయనకు వివరించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఒత్తిడిని ఎదుర్కొంటూ అనారోగ్యం పాలవుతున్నారని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ క్యాంపు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. దీనికి స్పందించిన పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు త్వరలోనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యుడు భాస్కర్ రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ కార్యదర్శి శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సీనియర్ జర్నలిస్టులు చంద్రమౌళి, టి మాధవరాయుడు, రుద్రగోని నర్సింగ్ గౌడ్ పాల్గొన్నారు.